/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 2-2-2023 • సంపుటి:7 • సంచిక:28 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, గురువారం, తిథి: ద్వాదశి, సా.4.26 వరకు, నక్షత్రం: ఆరుద్ర, పూర్తిగా, వర్జ్యం: మ.12.48-2.36 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.27-11.13, మ.3.01-3.47 వరకు, రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వేతన జీవులకు ఊరట

2 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం

రూ.7లక్షల వరకూ పన్ను రాయితీ



## 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ'కి కేటాయింపుల్లో కోత

2




# బడ్జెట్ రూ.45.03 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అమృత్ కాలానికి ఇది తొలి పద్దు అని వెల్లడించారు. సప్తర్షి(సప్త రుషుల) రీతిలోనే బడ్జెట్‌లో ఏడు అంశాలకు (సమ్మిళిత వృద్ధి, చిట్ట చివరి వ్యక్తికి కూడా లబ్ధి చేకూరాలి, మౌలిక సదుపాయాలు- పెట్టుబడులు, సామర్థ్యాలను వెలికితీయడం, హరిత వృద్ధి, యువ శక్తి, ఆర్థిక రంగం బలోపేతం) ప్రాధాన్యం ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. అమృత కాలంలో ప్రవేశ పెడుతున్న ఈ తొలి బడ్జెట్‌లో అన్ని వర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తొమ్మిదేళ్లలో ..మిగతా 2లో



- ప్రణాళికేతర వ్యయం రూ.25.59 లక్షల కోట్లు
- ప్రణాళికా వ్యయం రూ.19.44 లక్షల కోట్లు
- సామాన్యుల సాధికారతే లక్ష్యం
- ఏడు అంశాలకు ప్రాధాన్యం
- రక్షణ శాఖకు భారీగా కేటాయింపులు
- వృద్ధి రేటు 7 శాతంగా అంచనా
- 2047 లక్ష్యంగా పథకాలు
- ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- వేతన జీవులకు కొత్త పన్ను శ్లాబులు

## దేశాభివృద్ధికి బలమైన పునాది

### ఇది అందరి ఆకాంక్షల బడ్జెట్

### పేదలు, మధ్యతరగతి, రైతుల కలలు సాకారం

### ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైతులు,గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించినట్లు చెప్పారు. చారిత్రక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు అని అన్నారు. విశ్వకర్మలకు తొలిసారి ..మిగతా 2లో

## వచ్చే ఆదాయం..




- మొత్తం పన్నుల రూపేణా వచ్చే ఆదాయం రూ.33.61 లక్షల కోట్లు
- కేంద్ర ఆదాయంలో రాష్ట్ర పన్నుల వాటా రూ.10.22 లక్షల కోట్లు
- ఇన్‌కం టాక్స్ రూపేణా వచ్చేది రూ.9.01 లక్షల కోట్లు
- జీఎస్టీ ద్వారా కేంద్రానికి వచ్చే ఆదాయం రూ.9.57లక్షల కోట్లు
- రూపాయి పోక..
- వివిధ రంగాల్లో కేంద్ర పథకాల కోసం రూ.14.68 లక్షల కోట్లు
- పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే వాటా రూ.5.13లక్షల కోట్లు

## శాఖల వారీగా కేటాయింపులు

- రక్షణశాఖ – రూ.5.94 లక్షల కోట్లు
- రోడ్లు, హైవేలు – రూ.2.70 లక్షల కోట్లు
- రైల్వే శాఖ – రూ.2.41 లక్షల కోట్లు
- పౌరసరఫరాల శాఖ – రూ.2.06 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖ – రూ.1.6 లక్షల కోట్లు
- వ్యవసాయ శాఖ – రూ.1.25 లక్షల కోట్లు
- రాష్ట్రాలకు వడ్డీ లేని రుణం కోసం రూ.13.7లక్షల కోట్లు
- నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కోసం రూ.19,700 కోట్లు
- ఎనర్జీ ట్రాన్సిషన్ కోసం రూ.38 వేల కోట్లు
- అర్బన్ ఇన్‌ఫ్రా ఫండ్ రూ.10వేల కోట్లు
- ఈ-కోర్టు ప్రాజెక్టు విస్తరణ కోసం మూడో విడత రూ. 7 వేల కోట్లు

## తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు ఇవే!




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశ ఆర్థిక వృద్ధిలో ఎంతో కీలకమైన 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఆశాదీపం అని బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు సంస్థలకూ కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు చేశారు. మొత్తంగా చూసుకుంటే ..మిగతా 2లో

## రైల్వేకు 2.40 లక్షల కోట్లు

- భారీగా కేటాయింపులు..
- ప్రీమియర్ రైళ్లలో మెరుగైన సదుపాయాలు
- ట్రాక్‌ల సామర్థ్యం పెంపునకు రూ.17,296 కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: బడ్జెట్‌లో రైల్వేకు ఈ సారి కేంద్రం భారీగా కేటాయింపులు జరిపింది. గత బడ్జెట్‌లో రూ.1.4 లక్షల కోట్లు కేటాయించగా.. ఈసారి ఏకంగా రూ.2.40 లక్షలు కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2013-14లో జరిపిన కేటాయింపులతో పోలిస్తే 9 రెట్లు అధికమని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈసారి బడ్జెట్‌లో కొత్త రైళ్ల ప్రస్తావన లేనప్పటికీ.. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు వెచ్చించనున్నారు.రాజధాని, శతాబ్ది, హంసఫర్, తేజస్ వంటి ప్రీమియం రైళ్లలో సౌకర్యాల మెరుగుకు ఈ సారి బడ్జెట్లో పెద్దపీట వేశారు. ప్రయాణికులకు ఆహ్లాదకర ప్రయాణాన్ని అందించేందుకు దాదాపు వెయ్యికి పైగా కోచ్‌లను ఆధునికీకరించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ రైళ్ల కోసం వేగానికి ..మిగతా 2లో

## రైతులకు రూ.20 లక్షల కోట్ల రుణాలు

- పంట రుణాల లక్ష్యం 11 శాతం పెంపు
- శ్రీఅన్న కేంద్రంగా భారత్
- ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగానికి 'పీఎం-ప్రణామ్'
- వ్యవసాయ అంకురాలకు ప్రత్యేక నిధి

2



## అందరికీ ఉపయోగపడేలా కేంద్ర బడ్జెట్

### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన





అమరావతి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): కేంద్ర బడ్జెట్‌ను మంచి బడ్జెట్ అని భావిస్తున్నామని ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై బుగ్గన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఏడాది కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ''రాష్ట్రానికి ఎరువుల్లో రూ.50వేల కోట్లు తగ్గించారు. రాష్ట్ర ప్రభుత్వం సలహాల మేరకు కేటాయింపులు చేసినందుకు ధన్యవాదాలు. రాష్ట్రంలో సౌర విద్యుత్ ప్లాంట్ల కోసం పాలసీ ప్రకటించారు. ఏపీ విజ్ఞప్తితో పీఎం ఆవాస్ యోజన నిధులు పెంచారు. రాష్ట్రంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు అభినందనీయం. ఎయిర్‌పోర్టులు, పోర్టులు, హెలిప్యాడ్‌ల ఏర్పాటుతో ప్రయోజనం. వ్యక్తిగత పన్ను మినహాయింపు రూ.7లక్షలకు పెంచడం అభినందనీయం. బడ్జెట్లో రాష్ట్రానికి ప్రత్యేక అంశాలు ఇంకా తెలియరాలేదు'' అని బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి తెలిపారు.

**సీఎం ఎక్కడ ఉంటే అదే సీఎం పరిపాలనా కార్యాలయం: బుగ్గన**

పాలన వికేంద్రీకరణ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని బుగ్గన ..మిగతా 2లో

## ఏ వస్తువుల ధరలు తగ్గుతాయి..? ఏవి పెరుగుతాయి..?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు పూర్తిస్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వం కొన్నింటిపై దిగుమతి సుంకాల రాయితీ కల్పించగా, మరి కొన్నింటిపై పన్ను భారం వేయడంతో కీలక వస్తువుల ధరల్లో మార్పులు రానున్నాయి. బడ్జెట్-2023 ప్రకారం.. ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయి..? వేటిపై భారం పడనుందనే విషయాన్ని ఓసారి పరిశీలిస్తే..

- కెమెరా లెన్సులపై కస్టమ్స్ సుంకంపై ఏడాది పాటు మినహాయింపు ..మిగతా 2లో

## క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా వేలూరు

- పరిశోధన రంగంలో విద్యకు పెద్దపీట
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



వేలూరు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: పరిశోధన రంగంలో విద్యకు పెద్ద పీట వేస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. వేలూరును క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. వేలూరులోని వీఐటీ యూనివర్సిటీ ప్రాంగణంలో మాజీ సీఎం కరుణానిధి హాస్టల్ బ్లాక్, పెరల్ రీసెర్చ్ పార్క్‌ను స్టాలిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి వి ఐ టి సహకారం అవసరమని అన్నారు. వి ఐ టి దేశవ్యాప్తంగానే కాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన సంస్థ మాజీ సీఎం కరుణానిధి పేరు పెట్టడం గొప్ప విషయమని చెప్పారు. కరుణానిధి కొడుకుగా వి ఐ టి కి ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రితో ..మిగతా 2లో

## వైసీపీ 31 మంది ఎంపీలు ఏం సాధించారు?

- కేంద్రానికి బాగుంది
- రాష్ట్రానికి తీవ్ర అన్యాయం
- బడ్జెట్‌పై స్పందించిన చంద్రబాబు



అమరావతి: ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా భారత్ నిలవడం శుభపరిణామం అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు అన్నారు. వ్యవసాయ, మౌలిక రంగాలను నిలబెట్టేలా కేంద్ర బడ్జెట్ ప్రణాళికలున్నాయని తెలిపారు. అయితే, పోలవరం సహా పలు ప్రాజెక్టులు, రాష్ట్రానికి కేటాయింపులు లేకపోవడం నిరాశ కలిగించిందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధి లక్ష్యం సాధించేలా ఉందని చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ.. ఇప్పుడు ఐదో స్థానంలోకి రావడం గొప్ప విషయమని కొనియాడారు. 2047 లక్ష్యంగా పథకాలు, కార్యక్రమాల రూపకల్పన దిశగా ఆలోచనలు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు రూ.20 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు, పీఎం ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం రూ.79 వేల కోట్లు, ఆక్వా రంగానికి రూ.6వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రవాణా రంగంలో 100 ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై రూ.75 వేల కోట్ల పెట్టుబడులు ఉత్తమ ఫలితాలను ఇస్తాయని అభిప్రాయపడ్డారు. ఆదాయపు పన్ను శ్లాబ్లలో మార్పులు తెచ్చి వేతన జీవులకు ఊరట కల్పించారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రాజెక్టులకు ఆశించిన కేటాయింపులు లేకపోవడం నిరుత్సాహం కలిగించిందని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కరవు ప్రాంతాల కోసం కేంద్ర బడ్జెట్లో రూ.5,300 కోట్లు ..మిగతా 2లో

## నిరాశ కలిగించింది

- విభజన హామీలపై ప్రశ్నిస్తాం
- పోలవరం నిధులను మెన్షన్ చేయలేదు
- కేంద్ర బడ్జెట్‌పై వైసీపీ ఎంపీల పెదవి విరుపు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): విభజన చట్టం హామీల విషయంలో నిరాశ కలిగించిందని వైఎస్సార్సీపీ ఎంపీలు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఢిల్లీలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మిథున్ రెడ్డి స్పందిస్తూ, పోలవరం ప్రాజెక్టుకు ..మిగతా 2లో

### మంచిమాట

నిలబడి ఆలోచిస్తే
అద్భుతాలు జరగవు.
నిరంతరం శ్రమిస్తేనే
విజయం నిన్ను
వరిస్తుంది.

శుభోదయం

## జగన్.. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): సీఎం వైఎస్ జగన్ తీరుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్విటర్ వేదికగా విమర్శలు సంధించారు. వైకాపా పాలనపై తనదైన శైలిలో స్పందించారు. ''అరకులో బాక్సైట్ తవ్వకాలను ప్రోత్సహిస్తున్న భారతదేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి.. కామ్రేడ్ చారు మజుందార్, కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి, కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య వంటి 'క్లాస్ వార్' గురించి మాట్లాడుతున్నారు. వాట్ ఏ ఐరనీ! ఆంధ్రప్రదేశ్లో వర్గాలకు తావు లేదు, ప్రజలంతా వైకాపా రాజ్యానికి బానిసలుగా అయిపోయారు. భూమి నుంచి ఇసుక వరకు, మద్యం నుంచి గనుల వరకు, అడవుల నుంచి కొండల వరకు, కాగితం నుంచి ఎర్రచందనం ..మిగతా 2లో

## వాయిస్ రికార్డు అయితే, ఫోన్ ట్యాపింగ్ అంటున్నారు

- ఆ అవసరం ప్రభుత్వానికి లేదు
- కోటం వ్యాఖ్యలపై సజ్జల ఆగ్రహం

2



## సీఎం ఎక్కడి నుంచి పాలిస్తే అదే రాజధాని

### స్పీకర్ తమ్మినేని సీతారాం



విశాఖపట్నం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): విశాఖ రాష్ట్ర రాజధానిగా నిర్ణయించబడుతుతుందని మంచి ప్రకటన చేసారు సిఎం జగన్. రాష్ట్ర ప్రజలంతా సంతోషాన్ని తెలియపరుస్తున్నారు. జగన్ నిర్ణయం అద్భుతం.. ప్రజలంతా స్వాగతిస్తున్నారు. రాష్ట్ర రాజధాని ఏదని గూగుల్‌లో సెర్చ్ చేసిన విశాఖనే చూపిస్తుందన్నారు స్పీకర్ తమ్మినేని సీతారాం. అన్ని రకాలుగా కనెక్టివిటీ హబ్ గా విశాఖ ఉంది. పారిశ్రామిక దిగ్గజాలు సైతం విశాఖపై ఆసక్తి చూపుతున్నారు. స్వయంగా జగన్‌నే విశాఖలో ఉంటానని పారిశ్రామిక ..మిగతా 2లో

## దేశాభివృద్ధికి బలమైన పునాది

బడ్జెట్‌లో స్థానం దక్కిందని.. బడ్జెట్‌లో అనేక ప్రోత్సహాకాలు ప్రకటించామని మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. అమృత్ కాల్‌లో ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్ భారతదేశ అభివృద్ధి కోసం బలమైన పునాదిని నిర్మిస్తుందని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్ పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలు, రైతులతో సహా అందరి ఆకాంక్షలను, కలలను నెరవేరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ భారత అభివృద్ధితోపాటు గొప్ప సంకల్పాన్ని నెరవేరుస్తుందన్నారు. మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకాన్ని ప్రారంభించామని.. మహిళా సాధికారత కోసం ఎన్నో చర్యలు చేపట్టినట్లు ప్రధాని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వివరించారు.దేశం కోసం కష్టపడి పనిచేసిన 'విశ్వకర్మ' ఈ దేశ సృష్టికర్త అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తొలిసారిగా 'విశ్వకర్మ' శిక్షణ, సహాయానికి సంబంధించిన పథకాన్ని బడ్జెట్లో తీసుకొచ్చినట్లు వివరించారు. ౖకs విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ద్వారా సంప్రదాయ వృత్తుల వారికి చేయూతను అందించనున్నట్లు వివరించారు.ఈ బడ్జెట్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ గ్రోత్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ జాబ్లను మరింత ప్రోత్సహించేలా స్థిరమైన భవిష్యత్తు కోసం రూపొందించినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. బడ్జెట్లో సాంకేతికత, కొత్త ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించామమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.. మహిళా స్వయం సహాయక సంఘాలు వారి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తాయి. ఇళ్లలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రత్యేక పొదుపు పథకం ప్రారంభించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

## వేతన జీవులకు ఊరట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్లో మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట లభించింది. వ్యక్తి పన్ను పరిమితిని రూ.7లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి ఈ సారి బడ్జెట్‌లో కీలక మార్పులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఇక నుంచి రిటర్నులు దాఖలు చేసే సమయంలో 'కొత్త ఆదాయ పన్ను విధానం' డీఫాల్ట్ ఆప్షన్‌గా వస్తుంది. పాత పన్ను విధానంలో ఉన్న వారు ఎప్పటిలా అందులో పొందుతున్న రాయితీలను మునుపటిలా కొనసాగించవచ్చు. వారు కోరుకుంటే కొత్త పన్ను పరిధిలోకి రావచ్చు. కొత్త పన్ను విధానానికి సంబంధించి బడ్జెట్‌లో చేసిన మార్పులు ఈ విధంగా ఉన్నాయి...

కొత్త పన్ను విధానంలో గతంలో రూ.5 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ ఇచ్చేవారు. కానీ, ఈ సారి ఆ రిబేట్ పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని రూ.7లక్షలకు పెంచారు. రూ.7లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. పాత పన్ను విధానంలో ఎటువంటి మార్పు చేయలేదు.కొత్త ఆదాయ పన్ను విధానంలోని శ్లాబుల సంఖ్యను కూడా తగ్గించారు. గతంలో 6 శ్లాబులు ఉండగా.. వాటిని తాజాగా 5కు కుదించారు.

రూ.3 లక్షల వరకు ఎటువంటి పన్ను విధించరు.

రూ.3-6 లక్షల వరకు 5 శాతం పన్ను విధిస్తారు.

రూ.6-9 లక్షల వరకు 10 శాతం పన్ను చెల్లించాలి.

రూ.9-12 లక్షలకు 15 శాతం, రూ.12-15 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20 శాతం పన్ను కట్టాలి.

కొత్త విధానంలో రూ.15 లక్షల ఆదాయం దాటిన వారిపై అత్యధికంగా 30 శాతం పన్ను రేటు విధిస్తారు.

ఉదాహరణకు 'ఎ' అనే వ్యక్తి ఏడాదికి రూ.7 లక్షల ఆదాయం పొందితే.. తొలి 3 లక్షలకు ఎలాంటి పన్ను ఉండదు. తర్వాత 4 లక్షలకు పై శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ, ఈ సారి ఆ మొత్తంపై రిబేట్ ఇచ్చారు. దీంతో రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

వార్షికాదాయం రూ.15 లక్షలు ఉంటే రూ.1.5లక్షల వరకు పన్ను చెల్లించాల్సి రావచ్చు. గతంలో ఇది రూ.1.87 లక్షల వరకు ఉంది. అత్యధిక ఆదాయపన్నుపై సర్‌చార్జ్ రేటును 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గించారు. కొత్త పన్ను విధానంలో రూ.15.5 లక్షల ఆదాయం దాటితే స్టాండర్డ్ డిడక్షన్ రూ.52,500గా ప్రకటించారు.

## 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ'కి కేటాయింపుల్లో కోత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గ్రామీణాభివృద్ధి శాఖ, 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని'కి ఈ బడ్జెట్లో కేటాయింపులను కుదించారు. గ్రామీణాభివృద్ధి శాఖకు ఈసారి రూ.1,57,545 కోట్లను కేటాయించారు. క్రితం బడ్జెట్‌తో పోలిస్తే ఇది 13 శాతం తక్కువ.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకానికి కేటాయింపులను దాదాపు మూడోవంతు కుదించడం గమనార్హం. నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం.. ఈ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించారు. క్రితం బడ్జెట్‌లో దీనికి రూ.73,000 కోట్లు అలాట్ చేశారు. కానీ, సవరించిన అంచనాల ప్రకారం ఈ ఏడాది ఈ పథకానికి రూ.89,400 కోట్లు ఖర్చయ్యాయి. మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే ప్రకారం.. ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ కింద ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారి సంఖ్య కొవిడ్ పూర్వ స్థాయికి చేరుకుంది. మహమ్మారి సంక్షోభం నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుందనడానికి ఇదే నిదర్శమని సర్వే పేర్కొంది. 2021-22లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌కు రూ. 73,000 కోట్లు కేటాయించగా.. ఆ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం రూ.98,467.85 కోట్లు ఖర్చు చేసింది. 2020-21లో రూ.1,11,169 కోట్లు ఈ పథకం కోసం ప్రభుత్వం వెచ్చించింది.

## రైల్వేకు 2.40 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగా ట్రాకుల సామర్థ్యాన్ని పెంచేందుకు బడ్జెట్‌లో రూ.17,296 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలున్నప్పటికీ.. ట్రాకుల సామర్థ్యం సరిగా లేకపోవడంతో వందే భారత్ రైళ్ల వేగం ప్రస్తుతం 130 కిలోమీటర్లుగా ఉంది. బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి వాటి రవాణా కోసం 100 క్లిష్టమైన రవాణా మౌలిక ప్రాజెక్టులు గుర్తించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. ప్రాధాన్య ప్రాజెక్టులుగా గుర్తిస్తూ వీటికి మొత్తం రూ.75వేల కోట్లు కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. ఇందులో రూ.15వేల కోట్లు ప్రైవేట్ మార్గాల నుంచి రానున్నాయని చెప్పారు. బడ్జెట్లో ప్రకటించిన నిధులను రైల్వే ట్రాకులు, వ్యాగన్లు, విద్యుదీకరణ, సిగ్నలింగ్, స్టేషన్ల సౌకర్యాల కల్పన, ప్రయాణికుల భద్రత కోసం వినియోగించనున్నారు.

ప్రాంతీయ కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం గత కొన్నేళ్లుగా పెద్దపీట వేస్తోంది. ఉడాన్ స్కీమ్ ఇందులో భాగమే. దీనికి కొనసాగింపుగా 50 ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టులు, వాటర్ ఎరోడ్రోమ్స్, అడ్వాన్స్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌ను మెరుగు పరచనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఉడాన్ స్కీమ్ కింద గడిచిన ఆరేళ్లలో 1.15 కోట్ల మంది ప్రయాణాలు చేశారన్నారు. 2014లో 74గా ఉన్న ఎయిర్‌పోర్టుల సంఖ్య 147కు పెరిగిందని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా భారత్ అవతరలించిందని తెలిపారు.

## జగన్.. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

వరకు ఏపీ నుంచి వచ్చే ప్రతి పైసా ధనిక ముఖ్యమంత్రి చేతిలోనే ఉంది. నిజంగా క్లాసిక్! వైకాపా ఏపీలోని పేదలను సామాన్యతతో సంతృప్తిగా ఉండేలా చేసింది. వారి జీవితాలు, గౌరవం, శ్రమ కొన్ని డబ్బులకు అమ్ముడుపోయాయి. ఏపీలో మిడిల్ క్లాస్ అత్యంత నిర్లక్ష్యం. వారిని టాక్స్ పేయింగ్ మూగ సేవకులుగా వైకాపా పరిగణిస్తోంది. వైకాపా ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడుల గెలాక్సీ తీసుకురాగలిగినప్పుడు.. దావోస్ ఎవరికి కావాలి? మన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఇప్పటికే నూడుల్స్ సెంటర్, చాయ్ పాయింట్లను ప్రారంభించారు. ఇప్పుడు ఐటీ కంపెనీల ఏర్పాటు కోసం మాత్రమే వేచి ఉన్నారు. ఇది మరో క్లాస్ చట్టం'' అని పవన్ కల్యాణ్ వ్యంగాస్త్రాలు సంధించారు.

# బడ్జెట్.. రూ.45.03 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించామని చెప్పారు.దేశం వృద్ధిరేటు శరవేగంగా పెరుగుతోందని.. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. ప్రపంచ సవాళ్లను భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొని నిలబడిందన్నారు. జీ20 అధ్యక్ష బాధ్యతలతో భారత్ కీలక ప్రస్థానాన్ని ప్రారంభించిందన్నారు. వృద్ధి రేటు 7శాతం ఉంటుందని అంచనా వేస్తున్నామని నిర్మలా సీతారామన్ అన్నారు. 'భారత్ ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. దేశంలో గత తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయ్యింది. అంతర్జాతీయంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంది. భారత్‌లో డిజిటల్ యూపీఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. ఈపీఎఫ్‌వోలో ఉద్యోగుల సంఖ్య రెట్టింపు అయ్యింది. ఆత్మనిర్భర్ భారత్‌లో చేనేత వర్గాలకు లబ్ధి చేకూరింది. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్. కొవిడ్ సమయంలోనూ ఎవరూ ఆకలితో బాధపడకుండా చూశాం. ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగుతోంది. వంద కోట్లమందికి 220 కోట్ల వ్యాక్సిన్ డోసులు అందించాం. భారత ఆర్థిక వ్యవస్థ సరైన దారిలో పయనిస్తోంది'' అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బడ్జెట్లో ఏడు అంశాలకు ప్రాధాన్యతనిచ్చామన్న కేంద్ర మంత్రి.. రైతులు, మహిళలు,యువత, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేలా సంస్కరణలు తీసుకొస్తామన్నారు. మహిళల అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు.

**వ్యవసాయాభివృద్ధి కోసం..**

రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధిని మరింత పెంచుతున్నామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. వ్యవసాయ రంగంలో సవాళ్లు ఎదుర్కొనేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తామన్నారు. కరువు ప్రాంత రైతులకు 5వేల 300 కోట్లు కేటాయించారు.

**2047 లక్ష్యంగా పథకాలు**

అమృత కాల విజన్‌పై ఆర్థిక మంత్రి వివరించారు. 2047 లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నామన్నారు. ప్రపంచంలో అత్యధికంగా 7 శాతం వృద్ధిరేటు ఉన్న ఆర్థిక వ్యవస్థ భారత్‌దేనన్నారు. సామాజిక భద్రత, డిజిటల్ పేమెంట్లలో చక్కటి వృద్ధి సాధించామన్నారు. సామాన్యుల సాధికారితకు ఈ బడ్జెట్ దోహదపడుతుందన్నారు. హరిత అభివృద్ధి దిశగా అనేక విధానాలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యత పెంచుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 157 నర్సింగ్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. పీఎం మత్స్యసంపద యోజనకు అదనంగా రూ.6 వేల కోట్లతో ప్రత్యేక పథకం తీసుకోస్తామన్నారు.

**పేదల సంక్షేమం కోసం..**

దళితుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు తీసుకొస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. పీఎం ఆవాస్ యోజనకు రూ.79 వేల కోట్ల కేటాయించారు. యువత కోసం నేషనల్ డిజటల్ లైబ్రరీల ఏర్పాటు చేస్తామన్నారు. 81 లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఫార్మా రంగ అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ పరిశోధనల కోసం ప్రత్యేక ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సికిల్సెల్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక తోడ్పాటు అందిస్తామన్నారు. చిట్టచివరి వ్యక్తి వరకు లబ్ధి చేకూరాలన్నదే రెండో లక్ష్యమని మంత్రి ప్రకటించారు.

రాష్ట్రాల కోసం..

రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు పథకం కోసం 13.7 లక్షల కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. గిరిజన మిషన్ కోసం 10 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 50 ఎయిర్‌పోర్టులు, పోర్టుల పునరుద్ధరణ జరుగుతుందన్నారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కింద ఏటా రూ.10 వేల కోట్లు కేటాయించారు. చిన్నారులు, యువత కోసం జాతీయ స్థాయిలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామన్నారు. కీలకమైన వంద మౌలిక వసతుల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు కేటాయించారు. మూలధన వ్యయాలు మొత్తం రూ.10 లక్షల కోట్లుగా మంత్రి వివరించారు. నేషనల్ హైడ్రోజన్ మిషన్‌కు రూ.19,700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

**ఎంఎస్ఎంఈలకు ఊరట**

63 వేల సొసైటీల కంప్యూటరీకరణకు రూ.2,516 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 5జీ ప్రోత్సాహకానికి యాప్‌లఅభివృద్ధి కోసం వంద ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. లద్దాఖ్‌లో 13 గిగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.20,700 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఎంఎస్ఎంఈలకు ఊరట లభించింది. కొవిడ్ కాలంలో పూర్తిచేయలేని పనులకు డిపాజిట్ చేసిన మొత్తం తిరిగి చెల్లించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ-కోర్టుల ఏర్పాటుకు రూ.7 వేల కోట్ల నిధులు కేటాయిస్తామన్నారు. ఎంఎస్ఎంఈలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారసంస్థలకు డిజిలాకర్ సేవల విస్తరిస్తామన్నారు. కృత్రిమ వజ్రాల తయారీ, అభివృద్ధికి ఐదేళ్ల పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. రవాణా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు

ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం మిషన్ కర్మయోగిని ఏర్పాటు చేస్తామన్నారు. రవాణా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు కేటాయించారు. కృత్రిమ మేధ అభివృద్ధికి 3 సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సు ఏర్పాటు చేయనున్నామన్నారు. సాగు, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల కోసం కృత్రిమ మేధ అభివృద్ధి జరగాలన్నారు. ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు అవుతుందన్నారు. డిజిటల్ ఇండియాకు అనుగుణంగా వన్స్టాప్ ఐడెంటిటీ కేవైసీ విధానం రానుంది.

# రైతులకు రూ.20 లక్షల కోట్ల రుణాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వచ్చే ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల లక్ష్యాన్ని 11 శాతం పెంచి రూ.20 లక్షల కోట్లకు చేర్చుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. భారత్‌ను చిరుధాన్యాల (శ్రీఅన్న) కేంద్రంగా మారుస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని పెంచడం కోసం పీఎం-ప్రణామ్ పేరిట ప్రత్యేక పథకాన్ని ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలోని అంకుర సంస్థల కోసం ప్రత్యేక నిధిని ప్రకటించారు. బడ్జెట్ 2023ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన మంత్రి.. వ్యవసాయం, అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక ప్రకటనలు చేశారు.

రూ.20 లక్షల కోట్ల రుణాలు..

వ్యవసాయ రుణ వితరణ లక్ష్యాన్ని రూ.20 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు సీతారామన్ ప్రకటించారు. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. స్వల్పకాల పంట రుణాలను 7 శాతం వడ్డీరేటుకే అందజేస్తామన్నారు. చిన్న, సన్నకారు రైతుల కోసం తనఖాలేని రుణ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంచారు.

'శ్రీఅన్న' కేంద్రంగా భారత్..

చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రపంచానికి పరిచయం చేయడంలో భారత్ ముందుందని సీతారామన్ తెలిపారు. చిరుధాన్యాలను మంత్రి తన ప్రసంగంలో 'శ్రీఅన్న'గా వ్యవహరించడం గమనార్హం. వీటి వినియోగం ద్వారా పోషకాహారం, ఆహార భద్రతతో పాటు రైతుల సంక్షేమం కూడా సాధ్యమవుతుందని ప్రధాని మోదీ గతంలో చెప్పినట్లు గుర్తుచేశారు. భారత్‌లో జొన్న, రాగి, బాజ్రా, సామలు.. సహా పలు రకాల చిరుధాన్యాలను పండిస్తున్నట్లు తెలిపారు. వీటి వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలు ఉంటాయని గుర్తుచేశారు. శతాబ్దాలుగా దేశ ఆహార పద్ధతుల్లో ఇవి భాగంగా ఉన్నాయన్నారు.

భారత్‌ను ప్రపంచ శ్రీఅన్న కేంద్రంగా మార్చడంలో భాగంగా హైదరాబాద్‌లో ఉన్న 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్'ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చనున్నట్లు ప్రకటించారు. తద్వారా శ్రీఅన్న సాగుకోసం మేలైన పద్ధతులు సహా ఇతర పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

ప్రత్యామ్నాయ ఎరువుల కోసం పీఎం ప్రణామ్..

ప్రత్యామ్నాయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'పీఎం- ప్రణామ్' పథకాన్ని ప్రకటించింది. దీంట్లో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం కోటి మంది రైతులకు సహకారం అందిస్తామన్నారు. అందుకోసం 10 వేల బయో-ఇన్‌పుట్ రీసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

వ్యవసాయ అంకురాలకు ప్రత్యేక నిధి

'అగ్రికల్చర్ యాక్సిలరేటర్ ఫండ్' ద్వారా వ్యవసాయ సంబంధిత అంకుర సంస్థలకు నిధుల ప్రోత్సాహాన్ని అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువ ఆవిష్కర్తలు ఏర్పాటు చేసే అంకురాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రైతులు ఎదుర్కొనే సవాళ్లకు నవీన, అందుబాటులో ఉండే పరిష్కారాలను చూపే స్టార్టప్‌లకు ఈ నిధులను అందజేస్తామన్నారు. సాగు పద్ధతులను ఆధునికీకరించే సాంకేతికతను వ్యవసాయంలోకి తీసుకురావడానికి కూడా ఈ నిధిని ఉపయోగిస్తామన్నారు. పంట దిగుబడి, రైతుల లాభదాయకతను పెంచేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు.

ఆత్మనిర్భర్ క్లీన్ ప్లాంట్ పథకం..

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం కోసం 'ఆత్మనిర్భర్ హార్టికల్చర్ క్లీన్ ప్లాంట్ పథకం' ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. దీని ద్వారా వ్యాధి నిరోధకత, నాణ్యత కలిగిన ప్లాంటింగ్ మెటీరియల్ను రైతులకు అందిస్తామన్నారు. దీనికోసం రూ.2,200 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

మత్స్యకారులకు..

రూ.6,000 కోట్ల పెట్టుబడి లక్ష్యంతో 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' అనే కొత్త పథకాన్ని తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా మత్స్యకారులు, విక్రేతలు, ఈ రంగంలోని సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మత్స్య దాణా తయారీకి కావాల్సిన ముడి సరకుల దిగుమతులపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తామన్నారు.

పత్తి దిగుబడి కోసం..

నాణ్యమైన పత్తి దిగుబడిని పెంచడానికి, ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత, వాల్యూ చైన్ విధానాన్ని 'పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం' ద్వారా అవలంబించనున్నట్లు సీతారామన్ తెలిపారు. తద్వారా రైతులు, ప్రభుత్వం, పరిశ్రమ మధ్య సమన్వయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. క్రాప్ ఇన్‌పుట్లతో పాటు మార్కెట్‌తో అనుసంధానం సహా ఇతర అదనపు సహకారం దీంతో సాధ్యమవుతుందన్నారు.

ప్రత్యేక డిజిటల్ మౌలిక సదుపాయాలు..

వ్యవసాయం కోసం ప్రత్యేకంగా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. పంట ప్రణాళిక, దిగుబడి అంచనా, మార్కెట్ ఇంటెలిజెన్స్, అగ్రిటెక్ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని రైతులకు అందించేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామన్నారు.

సహకార వ్యవస్థ.. చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసం సహకార వ్యవస్థ ఆధారిత ఆర్థిక నమూనాను అవలంబిస్తున్నట్లు సీతారామన్ పేర్కొన్నారు. దీనికోసం 63,000 'ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల' కంప్యూటరీకరణను చేపడుతున్నట్లు తెలిపారు. దీనికి రూ.2,516 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. పీఏసీఎస్‌లను బహుళ ఉపయోగ కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పీఏసీఎస్, ప్రాథమిక మత్స్య సొసైటీలు, డెయిరీ సహకార సొసైటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు ఇవే!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా రూ. 41,338 కోట్లు కాగా, తెలంగాణ వాటా రూ. 21,470 కోట్లుగా ఉంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు కేటాయింపులు ఇలా ఉన్నాయి..

ఏపీ సంస్థలకు కేటాయింపులు..

- ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ - రూ. 47 కోట్లు
- పెట్రోలియం యూనివర్సిటీ - రూ. 168 కోట్లు
- విశాఖ స్టీల్ ప్లాంట్ - రూ. 683 కోట్లు

తెలంగాణ సంస్థలకు కేటాయింపులు..

- సింగరేణి - రూ.1,650 కోట్లు
- ఐఐటీ హైదరాబాద్ - 300 కోట్లు
- మణుగూరు, కోట భారజల కర్మాగారాలకు - రూ. 1,473 కోట్లు

తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి కేటాయింపులు..

- రెండు రాష్ట్రాల్లోని గిరిజన విశ్వవిద్యాలయాలు - రూ. 37 కోట్లు
- మంగళగిరి, బీబీనగర్ సహా దేశంలోని 22 ఎయిమ్స్ ఆసుపత్రులకు - రూ. 6,835 కోట్లు
- సాలార్జంగ్ సహా అన్ని మ్యూజియాలకు - రూ. 357 కోట్లు

ఈ గణాంకాలను చూస్తే తెలుగు రాష్ట్రాలకు పెద్దగా కేటాయింపులు జరగలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్కు జీవనాడిలా భావిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ పేరుని కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రస్తావించలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వైజాగ్ రైల్వేజోన్కు నిధులు కేటాయించలేదు. చాలాకాలంగా ఉన్న డిమాండ్ను బడ్జెట్లో ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు.

## ఏ వస్తువుల ధరలు తగ్గుతాయి..? ఏవి పెరుగుతాయి..?

(మొదటిపేజీ తరువాయి)

- టీవీ పార్టులపై ప్రస్తుతం ఉన్న 5 శాతం కస్టమ్స్ సుంకాన్ని 2.5శాతానికి తగ్గించారు. దీంతో వీటి ధరలు తగ్గే అవకాశం- వెండిపై దిగుమతి సుంకాన్ని పెంచడంతో వీటి ధర పెరిగే అవకాశం- లిథియం అయాన్ బ్యాటరీలకు అవసరమైన సామగ్రిపైనా కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు - రొయ్యల ఆహార ఉత్పత్తుల దిగుమతిపైనా కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు. దీంతో దేశీయంగా తయారు చేసే వాటి ధరలు తగ్గుతాయి..

## అందరికీ ఉపయోగపడేలా కేంద్ర బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

రాజేంద్రనాథ్రెడ్డి తెలిపారు. ఒకే చోట అభివృద్ధి ఉండకూడదనేది ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ''విశాఖ రాజధాని అని సీఎం జగన్ ప్రకటన చేశారు. సీఎం ఎక్కడ ఉంటే అదే సీఎం పరిపాలన కార్యాలయం. రాజధాని అనే పదం రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు'' అని బుగ్గన అన్నారు.

## క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా వేలూరు

(మొదటిపేజీ తరువాయి)

విశ్వనాథన్ కు చిరకాల బంధం ఉందని అన్నారు. 26ఏళ్ల వయస్సులో పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన వ్యక్తి విశ్వనాథన్ అని స్టాలిన్ కొనియాడారు. 180మందితో ప్రారంభించి 80వేల మందికి చదువుకునే అవకాశం వి ఐ టి యూనివర్సిటీ కలిపిస్తోందని ఆయన కొనియాడారు. పుట్టిన పిల్లలకు తమిళ్ పేర్లు పెట్టలనేది తన తండ్రి కోరికని ఆయన కోరికను ఆచరించాలని స్టాలిన్ కోరారు. విద్యా సముపార్జన ను ఎవరు దొచుకోలేరని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి తమిళనాడుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.కాగా వి ఐ టి ఛాన్సలర్ విశ్వనాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీకి వచ్చిన మొదటి ముఖ్యమంత్రి కరుణానిధి అయితే రెండో ముఖ్యమంత్రి స్టాలిన్ అని అన్నారు. 1958లో మొదటి సారి కరుణానిధినీ కలుసుకున్నానని...తరువాత రాజకీయంగా కొంత దూరం ప్రయాణించినట్లు చెప్పారు. జై ఆంధ్ర ఉద్యమం లో తాను పాల్గొన్నట్లు గుర్తు చేసుకున్నారు. స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరగాంధీ ఆదేశాల మేరకు ఉద్యమానికి తనకు సంబంధం లేదని లేఖ రాశారని అన్నారు. అయితే కరుణానిధి తనను వ్యక్తిగతంగా పిలిచి సముదాయించారని ఆయన తెలిపారు. వి ఐ టి అభ్యున్నతిలో కరుణానిధి పాత్ర ఘననీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దురైమురుగన్, పొన్నముడి, గాంధీ, వి ఐ టి వైస్ ప్రెసిడెంట్ లు శంకర్ విశ్వనాథన్, శేఖర్ విశ్వనాథన్, జివి సెల్వం, వైస్ ఛాన్సలర్ రాంబాబు కొడాలి, ప్రో వైస్ ఛాన్సలర్ పార్థసారథి మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఎక్కడి నుంచి పాలిస్తే అదే రాజధాని

(మొదటిపేజీ తరువాయి)

వేత్తలకు చెప్పారు. విశాల తీర ప్రాంతం ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారబోతుంది. పోర్ట్స్, హార్బర్, జట్టీలు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నాం అన్నారు. లోకేష్ పాదయాత్రను డైవర్ట్ చేస్తున్నాం అంటున్నారు. ఆయనేమైనా జాతీయ నాయకుడా పాదయాత్ర చేసుకో. బహుముఖ ప్రజ్ఞాశాలి పాదయాత్ర డైవర్ట్ చేయడం.. శతాబ్దపు జోక్ అన్నారు తమ్మినేని సీతారాం. ఎన్నికలకు సిద్ధమౌతున్నాం. వచ్చే ఎన్నికలు పార్టీలు, వ్యక్తులు మధ్యకాదు. క్లాస్ వార్ జరగబోతోంది. సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అని అమరావతిలో పేదలకు ఇళ్ళస్థలం ఇవ్వద్దన్నాడు చంద్రబాబు. చంద్రబాబు నువ్వు క్రిమినల్ వి ముఖ్యమంత్రిగా పనిచేయడం నేరం పాపం. అణగారిన వర్గాల కోసం ఒకేఒక్కడు జగన్ పోరాడుతున్నారు. జనం జగన్ ఒకటైపోయారు. పేదల కోసం పోరాడే.. కమ్యునిస్టులు సైతం.. అమరావతి లో పేదలకు పట్టాలు పంపిణి ని అడ్డుకోవడం దారుణం. ఇది ఎంతదా రుణం.. తప్పు కదా. సింహం బోను లోంచి వచ్చి చీల్చి చీల్చి పడేసింది. విశాఖ రాజధానితో ఉత్తరాంధ్ర వలసలు ఆగుతాయి. కోటంరెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం. టాపింగ్ కి గురవుతున్నారంటున్న ఎమ్మెల్యేల పేర్లు కోటం రెడ్డి బైటపెట్టాలన్నారు.

## వాయిస్ రికార్డు అయితే, ఫోన్ ట్యాపింగ్ అంటున్నారు

అమరావతి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అడ్డదారుల్లోపోవడం సీఎం జగన్‌కు తెలియదన్నారు. వీరి ఫోన్లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం పార్టీకి, ప్రభుత్వానికి లేదన్నారు. ఫోన్ మాట్లాడేటప్పుడు ఎవరో ఆడియో రికార్డింగ్ చేస్తే దాన్ని ట్యాపింగ్ అంటున్నారన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి పరుషంగా మాట్లాడిన మాటలు ఎవరో రికార్డింగ్ చేసి ఉండొచ్చని, ఆ ఆరోపణలు బయటకు వస్తే దాని గురించి ఇంటెలిజెన్స్ చీఫ్ జాగ్రత్తగా ఉండాలని చెప్పి ఉండొచ్చేమో తెలియదన్నారు. 2024లో తెదేపా నుంచి కోటంరెడ్డి పోటీ చేసేందుకు గ్రౌండ్ సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేసేందుకు కొత్త అభ్యర్థిని పార్టీ చూసుకుంటుందన్నారు. సీబీఐ నోటీసు ఇచ్చిన నవీన్.. సీఎం జగన్ ఇంట్లో పనిచేసే వ్యక్తి అని, నవీన్తో ఎంపీ అవినాష్రెడ్డి ఫోన్ చేసి మాట్లాడటంలో ఏం అసహజం ఉందో అర్థం కావడంలేదని సజ్జల అన్నారు. చిన్నాన్న చనిపోతే ఆ విషయాన్ని ఫోన్ చేసి సమాచారం చెప్పడంలో తప్పేమైనా ఉందా? అని ప్రశ్నించారు. హత్య కేసులో కావాలని రాజకీయం చేస్తూ కుట్ర కోణం ఉందని చెప్పే ప్రయత్నం జరుగుతుందన్నారు. విశాఖ రాజధాని అవుతుందని సీఎం ప్రకటనలో అసందర్భం ఏముందన్న సజ్జల.. వీలైనంత త్వరగా విశాఖ వెళితే బాగుంటుందని సీఎం భావిస్తున్నారన్నారు. కోర్టు కేసు సమస్యలు పరిష్కారమయ్యాకే తప్పకుండా విశాఖ వెళ్తామని స్పష్టం చేశారు. 3 రాజధానులు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ విధానమన్నారు.

**రికార్డు చేయించిన వారితోనే రేపు మాట్లాడిస్తాం: బాలినేని**

తమ ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేయిస్తోందని సొంత పార్టీ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర విమర్శలు చేసిన దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అప్రమత్తమయ్యారు. నెల్లూరు జిల్లా వ్యవహారాలు చూస్తోన్న పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస్రెడ్డితో పాటు పార్టీ ముఖ్యనేతలతో సీఎం జగన్ సమావేశమయ్యారు. నెల్లూరు రూరల్కు వైకాపా ఇన్చార్జి పదవి నుంచి కోటంరెడ్డిని తప్పించాలని నిర్ణయించారు. ఇవాళ రాత్రి లేదా రేపు ఉదయం కొత్త ఇన్చార్జిని ప్రకటిస్తామని సమావేశం అనంతరం బాలినేని తెలిపారు. నెల్లూరులో జరిగిన అన్ని విషయాలను సీఎంతో చర్చించామన్నారు. కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని, కాల్ వాయిస్ రికార్డింగ్ జరిగిందన్నారు. కాల్ రికార్డింగ్ చేసిన కోటంరెడ్డి స్నేహితుడు భయపడి దాక్కున్నాడని, ఫోన్ రికార్డు చేయించిన వారితోనే రేపు మాట్లాడిస్తామన్నారు.

## వైసీపీ 31 మంది ఎంపీలు ఏం సాధించారు?

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించారని చంద్రబాబు అన్నారు.

జగన్ సర్కార్ పూర్తిగా విఫలమైంది..

విభజన చట్టం ప్రకారం ఏపీలో 7 వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నా.. వాటిని సాధించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, విభజన హామీల అమలు, రాజధాని నిర్మాణానికి నిధులు సాధించడంలో జగన్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. విభజన హామీల అమలుకు ఇదే చివరి బడ్జెట్ అని.. ఈ బడ్జెట్లోనూ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో 31 మంది ఎంపీలు ఉండి ఏం సాధించారని నిలదీశారు. ప్రాజెక్టులు, నిధుల కేటాయింపుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో సీఎం జగన్, వైకాపా ఎంపీలు పూర్తిగా చేతులు ఎత్తేశారని దుయ్యబట్టారు. సొంత కేసులు, స్వప్రయోజనాలకు మాత్రమే వైకాపా ఎంపీలు కట్టుబడి ఉన్నారని రుజువైందని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

## నిరాశ కలిగించింది

(మొదటిపేజీ తరువాయి)

నిధులు కేటాయింపు లేకపోవడం నిరాశ కలిగిందన్నారు. రైల్వే కారిడార్ గురించి కూడా ప్రస్తావవించలేదన్నారు. విభజన హామీలపై పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు.

**నిధులు కేటాయింపు ఏదీ: మోపిదేవి**

ఎంపీ మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ, ''పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకోవాలని ప్రధాని మోదీని అనేక సార్లు సీఎం కోరారు. చంద్రబాబు స్వార్థంతో పోలవరం తాకట్టు పెట్టారు. ఫిషరీస్ సెక్టార్ను సీఎం అభివృద్ధి చేస్తున్నారు. ఆక్వా విషయంలో కేంద్రం ఇంకా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. 6 లక్షల మందికి సీఎం జగన్ ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం పూర్తికి నిధులు కేటాయింపులు చేయాలి'' అని మోపిదేవి కోరారు.

**నిరాశ కలిగించింది: మార్గాని భరత్**

''ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి. వీటి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి. పోలవరం నిధులు మెన్షన్ చేయలేదు. ఈ బడ్జెట్ నుంచి ఏపీకి ఎక్కువ నిధులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామని'' ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు.

## పెన్షన్ పంపిణీ పరిశీలించిన వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఒకటవ సచివాలయ పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా ఒకటవ తేదీన వేకువ జాము నుంచే ఇంటికి వచ్చి అవ్వ తాతలకు పెన్షన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికేదక్కుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి ఇస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ సామినేని



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1, మనం న్యూస్: తమిళనాడు రాష్ట్రంలోని అరియలురు తిరుచి వాణి మహల్ ఫంక్షన్ హాల్లో రాంకో సిమెంట్స్ కు చెందిన శ్రీరామరాజు కుమారుని వివాహ వేడుకలలో ప్రభుత్వవిప్ జగ్గయ్య పేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ వేడుకలలో తమిళనాడు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు ఆర్ఎస్ రాజకన్నప్పన్ తో కలిసి ఈ వివాహ వేడుకల్లో సామినేని పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మహా శివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం



ముమ్మిడివరం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 18 నుండి 22 వరకు జరగబోయే శివరాత్రి మెత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఉదయం పందిరిరాట ముహూర్తం ఆలయ చైర్మన్ శ్రీ పెన్మత్స వాసురాజు చేతులు మీదుగా జరిపారు. అర్చకులు పురోహితుల వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నుండి ఐదు రోజులు అత్యంత ప్రతిష్టాత్మకంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు అభిషేకాలు, ద్వాదశ పుష్కర నదీజలాల అభిషేకం శూలాల సంబరం నిత్య కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. ఆఖరు రోజు పవిత్ర వద్ధగౌతమి నది వద్ద తెప్పోత్సవం తదితర కార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అర్చకులు బ్రహ్మశ్రీ ఉండి దత్తు శర్మ, స్వస్తివాచకులు నాగాభట్ల రవి శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు దండు వీరభ్రరాజు, వలవల రామకష్ణ, పర్యవేక్షణాధికారి బి వీరభ్రరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గృహ సారథులు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): జీకే వీధి మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వాలంటీర్స్ తో పాటు గహ సారథులు కూడా పాల్గొన్నారు. దీనికి సంబంధించి పూజారిపాకలు గ్రామంలో వాలంటీర్ శంకర్రావు తో కలిసి నూతనంగా నియమించిన గహసారధి సమిరెడ్డి పుష్ప ఓల్డ్ మరియు వితంతు పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొవటం జరిగింది.


## జనసేనలో 40 మంది పరిడి గ్రామస్థులు చేరిక



డుంబ్రిగుడ, ఫిబ్రవరి1, మనం న్యూస్: జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు విసుగు చెందిన అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ డుంబ్రిగుడ మండల పరిధిలో గల పరిడి గ్రామస్తులు బుధవారం అరకు నియోజకవర్గ నాయకులు బంగారు రామదాసు, కొన్నేడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో 40మంది జనసేన పార్టీలో చేరారు. దీంతో పార్టీలో చేరిన పెద్దలు, యువతకు జనసేన పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం నాయకులు చిన్నరావు శెట్టి ఆనంద్, శ్రీనివాసరెడ్డి, సంతోష్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపీ రాజధాని విశాఖ

### ఎంపీ విజయసాయి రెడ్డి



అమరావతి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: సిటీ ఆఫ్ డెస్టినీ, జెవెల్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్‌గా పేరు గాంచిన విశాఖ త్వరలో రాష్ట్ర రాజధాని కాబోతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశా లపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. విశాఖ నగర అభివద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిస్తోందని, కనెక్టివిటీ అబివద్ధికి పలు చర్యలు చేపడుతోందని అన్నారు.ప్రపంచ ఆర్థిక మందగమన సమయంలోనూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఏడాది 7% అభివద్ధి చెందిందని, 2023-24 సంవత్సరానికి 6.5% వద్ధి చెందు తుందన్న ఎకనామిక్ సర్వే నివేదిక గొప్ప ఊరట కలిగిస్తోందని విజయసాయి రెడ్డి అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణము కూడా నియంత్రణలో ఉండబోతుందని అన్నారు. జార?ండ్ రాష్ట్రం ధన్ బాద్ లో జరిగిన అగ్నిప్రమాదంలో చిన్న పిల్లలతో సహా 15 మంది మతి చెందడంతో పాటు మరో 20 మంది గాయాల పాలైన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విజయసాయి రెడ్డి అన్నారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. బహుళ అంతస్థుల్లో పాటిస్తున్న అగ్ని ప్రమాద భద్రత ప్రమాణాలును రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా తనిఖీలు చేపట్టాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దఢ నిశ్చయంతో చేపడుతున్న చర్యల కారణంగా దేశంలో అడవులు విస్తీర్ణం ప్రతి ఏడాది క్రమంగా పెరుగుతోందని విజయసాయి రెడ్డి అన్నారు. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏడాది పెరుగుతున్న ఆడవులు సరాసరి విస్తీర్ణానికి సంబందించి భారతదేశం ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని ఆయన అన్నారు. ప్రజలు దీనిని ఒక యజ్ఞంగా చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, చెట్లను సంరక్షించాలని తద్వారా అందమైన ప్రపంచానికి పునాదులు వేయాలని ఆయన కోరారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి

### పాచి పెంట శాంత కుమారి డిమాండ్




అనంతగిరి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండల కేంద్రములో బొడ్డ చెట్టు కాలనీ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చెర్మన్ శాంతకుమారి ఆధ్వర్యంలోబుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పెద్దకోట పిన్నకోట ప్రాంతంలోపర్యటించి రాష్ట్ర ప్రభుత్వం తలపట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణమునకు వ్యతిరేకించారు ఈసందర్భంగ మాట్లాడుతూ 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజన హక్కులు చట్టానికి భంగం కలిగిస్తూ 5 షెడ్యూల్ భూభాగంలో పిసా కమిటీ గ్రామ సభలు లేకుండా ఎటువంటి కార్యక్రమం చేయ కూడదని చట్టంలో ఉన్నప్పటికీ రాజ్యాంగమును తుంగలోతొక్కుతూ రాజ్యాంగాన్ని వైసిపి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన హక్కులు చట్టాలు కాల రాస్తుందని బిజెపి పార్టీ వైసీపీ పార్టీ ద్వంద వైఖరి విధానాలను తిప్పి కొట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారుఅనిల్ అంబానీ ఆదానిలకు గిరిజన ప్రాంతం గిరిజనుల గిరిజన అటవీ సంపాదన దారధతం చేస్తే చూస్తూ ఊరుకోనేది లేదని కాంగ్రెస్ పార్టీ గిరిజన సంపద కోసం ఎంత పోరాటయినాకైనా కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాటానికిసిద్ధంగఉన్నామని అన్నారు వైసీపీ ప్రభుత్వానికి స్థానిక ఎంపీలకు ఎమ్మెల్యేలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం పై మీ వైఖరి స్పష్టం చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము బిజెపి పార్టీ వైసీపీ పార్టీ గిరిజనులకు అనేక రకాలుగా మోసగిస్తుందని ఈ సందర్భంగా శాంత కుమారి ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే 2024 సంవత్సరములో కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీప్రధానమంత్రి అవుతారు గిరిజనులు హరిజనులకు న్యాయం జరుగుతుందని గ్రామస్తులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు అనంతగిరి మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు నందుల వరలక్ష్మి అరకు వేలిమండల అధ్యక్షులు బోయి మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన నిర్మల జంపరంగి వెంకట్ బాబు వంతల విజయ్ కుమార్ దిసరి లక్ష్మణరావు జన్ని అప్పలరాజు కొర్ర దామోదర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**డుంబ్రిగుడలో..**

వంతర్డ గ్రామంలో మౌలిక సదుపాయాలు శూన్యమని, గ్రామంలో ఉన్న అంగన్వాడి భవనంపునాదులకే పరిమితమైందనిఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చైర్మన్ పాచిపెంట శాంతకుమారి అన్నారు. బుధవారం ప్రజధర్బార్ కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ మండల కేంద్రానికి వంతర్ధ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు శూన్యమని ప్రధాన సమస్యలు మంచినీరు సౌకర్యం, డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న అంగనవాడి భవనం పునాదులకే పరిమితమైందని చెప్పారు. స్థానిక ఎంపి, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్పందించి ఈ గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యలో నిలిచిన అంగన్వాడీ భవన నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లూరి దయనిది, మండల ప్రధాన కార్యదర్శి తెడబారికిభీమారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపరంగి వెంకట్ బాబు, గొల్లూరి గాసినాయుడు,వంతల సీతారాం, గ్రామస్తులు కిలో బాలాజీ,కోర్రదా మోదర్,గొల్లూరిభీమరాజు,మహిళలుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ ఈ కేవైసీ ధ్రువీకరణ చేయించుకోవాలి

### రామమోహన్ రావు



కంచికచర్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: పదవీ విరమణ పొందిన పెన్షన్ దారులు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సానే రామ్మోహన్రావు తెలిపారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశంలో సంఘ అధ్యక్షుడు సానె రామోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్సు ఇ కె వై సి ధ్రువీకరణ చేయించుకోవాలని అన్నారు.ఇందుకు పెన్షనర్సు తమ ఆధార్ కార్డు, సియఫ్ యమ్ యస్ ఐడి నెంబర్, ఆధార్ కు లింకు చేసిన మొబైల్, ఇంటి నెంబర్ అడ్రస్ తీసికొని సబ్ ట్రెజరీ అధికారిని కలవాలని అన్నారు.కావున కంచికచర్ల మరియు వీరులపాడు మండల పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్సు తప్పకుండా ఈకేవైసీ ధ్రువీకరణను కంచికచర్ల యస్ టి వో ద్వారా చేయించుకోవాలని కోరారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి ఎస్టీ ఓ చేస్తున్నారు. సి ఎఫ్ ఎం ఎస్ నెంబర్, వివరాలు కావాలంటే సంఘం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, సి హెచ్ స్వర్ణలత, బి వి సర్వేశ్వర రావు,షేక్ జానిమియా, పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న సౌర యాగం



తాళ్లపూడి, 1 ఫిబ్రవరి (మనం న్యూస్): మాఘమాసం వచ్చిందంటే చాలు భక్తులకు ప్రక్కిలంక గ్రామం శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయం లో జరిగే సౌర యాగం గుర్తుకు వస్తుంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గ తాళ్ళపూడి మండలం ప్రక్కిలంక లో గత ఆరేళ్లగా ఈ ఆలయ ప్రాంగణం లో ఏటా ఆలయ ప్రధాన అర్చకులు కౌతావరపు విశ్వనాధ శర్మ అద్వర్యం లో సౌర యాగం నిర్వహిస్తున్నారు. చివరి రోజున సూర్యనారాయణ మూర్తి కి కల్యాణ మెత్సవాన్ని నిర్వహస్తారు. చుట్టూ ప్రక్కల మండలాలు నుండి సైతం భక్తులు హాజరై నిత్యం తిర్ధ ప్రసాదాలు స్వీకరిస్తారు. దీనిలో భాగం గానే బుదవారం కుడా సూర్య నమస్కారాలు, అభిషేకాలు నిర్వహించారు.

## విద్యార్థుల బంద్ విజయవంతం

డుంబ్రిగుడ, ఫిబ్రవరి1, మనం న్యూస్: ఆశ్రమ పాఠశాల వసతి గహల్లో జరిగిన విద్యార్థుల మరణాలపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘంతో పాటు పలు గిరిజన సంఘాలు పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ మండలంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి సూర్యనారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత తరపున వైద్య ఖర్చులకు 5000 సాయం



తాళ్లపూడి, 1 ఫిబ్రవరి (మనం న్యూస్): తాళ్లపూడి మండల అన్నదేవరపేట గ్రామానికి చెందిన అయినపర్తి జాన్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురవ్వగా, ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు సంస్థ మండల అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఆపదలోనూ, బాధల్లోనూ, కష్టాల్లోనూ ఉన్నవారిని ఆదుకోవడంలో సంస్థ ముందుం టుందని, అవసరాలలో ఉన్న నిరుపేదలు సంస్థను ఆశ్రయిస్తే తగు సహాయం అందజేస్తామని అన్నారు. సంస్థ రీజనల్ చైర్మన్ వాసిబోయిన చంద్రయ్య, మండల కార్యదర్శి సాయన సుబ్బారావు, సంస్థ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బారనాల శంకర్, సంస్థ మండల ఈసీ మెంబర్స్ ఇంజరపు వెంకట కష్ణ సత్యనారాయణ, సనపల రాజశేఖర్, సంస్థ సభ్యులు కవల రామాంజ నేయులు, కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుతో సమావేశమైన కిడారి శ్రావణ్ కుమార్



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1, మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితులను చంద్రబాబు తెలుసుకున్నట్లు శ్రావణ్ కుమార్ విలేకరులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి కషి చేయాలని వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న అసమర్థత పాలన విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవాలని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

## పరిశుద్ధ దేవుని మందిర ఆవిష్కరణలో పాల్గొన్న డీఎన్ఆర్



కలిదిండి, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు బుధవారం కలిదిండి మండలం పెదలంక గ్రామంలో లీ చర్చ్ దైవజనులు కె.జాన్ మంగాచార్యులు ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన పరిశుద్ధ దేవుని మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా డిఎన్ఆర్ కు జాన్ మంగాచార్యులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు నీలపాల వెంకటేశ్వరరావు,మండల వైకాపా అధ్యక్షులు తిరుమాని రమేష్,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గద్దె ఆనంద్ కుమార్,నాయకులు అయినాలరాము,ముద్దం కష్ణ,నాగేశ్వరస్వామి దేవ స్థానం చైర్మన్ అయినాల సత్యనారాయణ, కొల్లాటి నాగరాజు,తిరుమాని నాగ రాజు, బొమ్మిడిధనరాజు,బొమ్మిడి జనార్ధన్,చిట్టూరి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మందిరంలో ఏసుప్రభు ఉన్నారు

### బ్రదర్ అనిల్ కుమార్



కలిదిండి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: నూతన మందిరములో ఏసుప్రభు ఉన్నారని అందుకే అంత పెద్ద ఎత్తున చర్చి కట్టబడిందని బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పెదలంకలో లీ గాడ్ చర్చ్ వ్యవస్థాపకులుకె.జాన్ మంగాచార్యులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పరిశుద్ధ దేవుని మందిరమును అనిల్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడియుంటారు అక్కడ నేనున్నానని ఏసుప్రభు మాట్లాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఏపీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు మేడిది జాన్సన్,కైకలూరు బిషప్ డా, డానియల్ పాల్ తూర్పుగోదావరి జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు , వివిధ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు, పెద్ద మొత్తంలో ప్రజలందరూ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ హజరత్ దివాన్ మస్తాన్‌వలి స్వామివారి ఉరుసు సందర్భంగా

### అంతరాష్ట్రాల స్థాయి బండలాగుడు (రాతి దూలం) పాటీలు



దేవనకొండ, 1 ఫిబ్రవరి (మనం న్యూస్): శ్రీశ్రీశ్రీ హజరత్ దివాన్ మస్తాన్‌వలి స్వామివారి ఉరుసు సందర్భముగా అంతరాష్ట్రాల స్థాయి బండలాగుడు (రాతి దూలం) పాటీలు' కొత్తపేట గ్రామంలో నిర్వహించబడును.కర్నూలు జిల్లా, దేవనకొండ మం, కొత్తపేట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ దివాన్ మస్తాన్వలిస్వామి ఉరుసు సందర్భముగా. తేది. 11-2-2023 శనివారం ఉదయం గం. 9-00 లకు బండ లాగుడు (రాతిదూలం) పోటీలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యములో నిర్వహించబడును. కావున ఆసక్తి గల క్రీడాకారులు తేది.10-2-2023 వ ఎంట్రీఫీజు ర్చు 500/-లు చెల్లించి తమ టీమ్ పేరును నమోదుచేసుకోవలసినదిగా కోరడమైనది. ఈ పోటీలో గెలుపొందిన వారికి ఈ క్రింది బహుమతులు ఇవ్వబడును.

**బహుమతులు:**

మొదటి బహుమతి : ర్చు 50,000/
రెండవ బహుమతి : రు 40,000/- :
మూడవ బహుమతి : ర్చు 30,000/-
నాల్గవ బహుమతి : రు 20,000/-
ఐదవ బహుమతి : ర్చు 10,000/-లు

అన్నదానం నిర్వహించబడును. పాల్గొన్న ఎద్దుల కడివారు , సంప్రదించవలసిన వారి ఫోన్ నెంబర్ : వ్యాఖ్యాత: వాడాల రామనాయుడు (నందికొట్కూరు.)సెల్: 9949140245, కన్వీనర్ : గిడ్డయ్య నాయుడు సెల్: 8106894468, ! ఆర్గనైజర్స్ : గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్ కొత్తపేట గ్రామం దేవనకొండ మం, కర్నూలు జిల్లా. తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు తక్షణ ఉపాధి కోసం ప్రణాళిక

విజయవాడ టౌన్, ఫిబ్రవరి 1, మనం బ్యూరో: పాలిటెక్నిక్ పూర్తి చేసిన యువతకు తక్షణం ఉపాధి అవకాశాలు లభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటి , నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ అన్నారు. విద్యార్థులలోని క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, వారిలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ నేతత్వంలో మూడు రోజుల 25వ రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ను బుధవారం కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌరభ్ గౌర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి పరంగా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్త ఆధునిక సాంకేతిక పోకడలకు అనుగుణంగా పాలిటెక్నిక్ విద్యలో నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. శారీరక, మానసిన వికాసానికి తోడ్పాటును అందించే క్రీడలకు తమ జీవితంలో ప్రతి ఒక్కరూ సముచిత ప్రాధన్యత ఇవ్వవలసి ఉందన్నారు. పారిశ్రామిక రంగానికి కావాలసిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని, తదనుగుణంగా పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ సిద్ధం చేసామన్నారు. ఇప్పటికే పూర్వపు జిల్లాల స్థాయిలో స్పోర్ట్స్ మీట్ లు పూర్తికాగా, అక్కడ విజయం సాధించిన 1500 మంది విద్యార్థులు మొత్తం 19 అంశాలలో పోటీ పడుతున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి విద్యార్థులు హాజరుకాగా, వారి సౌకర్యార్థం బస్టాండ్, రైల్వే స్టేషన్స్ నుండి బస్సులు ఏర్పాటు చేసారు. క్రీడాకారులకు అవసరమైన పౌష్టికాహారం, వసతిని అందించారు.



**అబ్బుర పరిచిన విద్యార్థులు మార్చ్ ఫాస్ట్**

స్పోర్ట్స్ మీట్ నేపథ్యంలో అయా జిల్లాల క్రీడా బందాల నుండి అధికారులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఆహుతులను ఆకర్షించింది. మార్చ్ ఫాస్ట్ కు అగ్రస్థానంలో సీనియర్ విద్యార్థినులు సాంప్రదాయ వస్త్ర ధారణలో జాతీయ జెండాలు చేతబూని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరి వెంబడి అయా జిల్లాల నుండి వచ్చిన క్రీడా బందాలు సుశిక్షితులై కవాతు నిర్వహించాయి. అనంతరం సౌరభ్ గౌర్, నాగరాణి తదితరులు క్రీడా జ్యోతిని వెలిగించారు. రంగురంగుల బెలూన్ లను గాలిలోకి వదిలారు. క్రీడా ప్రాంగణం అంతా రంగులు వెదజల్లేలా ప్రత్యేక బాణసంచా సామాగ్రిని కాల్చుటంతో పాటు, బాంబులతో రెత్తించారు. క్రీడా సంబర ప్రారంభ సూచకంగా సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి వాలీబాల్, సంచాలకురాలు టేబుల్ టెన్నిస్ ఆటలను ఆడి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి, సాంకేతిక విద్యా శాఖ సంయిక్త సంచాలకులు పద్మారావు, సాంకేతిక విద్యా బోర్డు కార్యదర్శి విజయ భాస్కర్, సంయిక్త కార్యదర్శి జానకి రామయ్య, ప్రాంతీయ సంయిక్త సంచాలకులు జెఎస్ఎన్ మూర్తి, నిర్మల్ కుమార్ ప్రియ, ఉప సంచాలకులు కళ్యాణ్, బోధన, ఉపాధి అధికారి రామకష్ణ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు అలవాటుపడితే ఎన్నో అనర్థాలు


**సీఐ నాగమురళి**



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1, మనం న్యూస్ః విద్యార్థులు తమ మంచి భవిష్యత్తు కోసం చదువు పైనే దష్టి సారించాలని మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు లోనైతే జీవితాల్లో ఎన్నో అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుందని జగ్గయ్య పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగ మురళి అన్నారు. పట్టణంలోని జేఆర్సి జూనియర్ కాలేజీలో మాదక ద్రవ్యాల తో కలిగే అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు గుట్కా గంజాయి లిక్కర్ వంటి వాటికి విద్యార్థి దశలో అలవాటు పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నో ఆశలతో మన బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మనల్ని మన తల్లిదండ్రులు చదివిస్తున్నారని వారి ఆశయాలు నెరవేరేలా మన భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్య పైనే దష్టి సారించాలని అన్నారు.మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై బివి రామారావు జే ఆర్ సి కాలేజ్ ప్రిన్సిపాల్ కేఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీవీ రాజు మున్సిపల్ పార్క్‌లో అకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి**



భీమవరం, ఫిబ్రవరి 1, మనం బ్యూరోః బి వి రాజు మున్సిపల్ పార్క్ ను జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన భీమవరం పట్టణం ను సుందరవదనంగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. పార్క్ కు వచ్చే వారికి కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. ఎక్కడా శానిటేషన్ లోటు లేకుండా చూడాలని , విద్యుతీకరణ చేసి పార్క్ ను సుందరీకరణ చేసి ప్రజలను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు.సందర్భంగా బి వి రాజు కళాశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ సుమారు ఒక కోటి 35 లక్షల రూపాయలతో బీవీ రాజు పార్కును అభివద్ధి చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ పార్కును ఐదు సంవత్సరాలపాటు సిఎస్ఆర్ నిధులతో నిర్వహించడం జరుగుతుందని వారు జిల్లా కలెక్టర్ కు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టరు వెంట పురపాలక సంఘం కమీషనరు యస్. శివ రామకష్ణ , విష్ణు కాలేజి డైరెక్టరు జె.ప్రసాద రాజు, విష్ణు ఉమెన్స్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలాజీ ఆదాయం రూ.2.15 లక్షలు

మామిడికుదురు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారి దేవస్థానం నందు బుధవారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,38,805/-లు మరియు నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.76,605/-లు. వెరశి మొత్తం రూ.2,15,410/-లు ఆదాయం వచ్చింది.శ్రీ స్వామి వారిని 3,851మంది దర్శించుకుని 3,092మంది అన్నప్రసాదం స్వీకరించారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు, ఛైర్మన్ శ్రీ చిట్టూరి రామకష్ణ , ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం .కే .టీ .నాగ వర ప్రసాద్ తెలియచేసారు. దీప్తి విద్యా సంస్థలు, మామిడికుదురు వాస్తవ్యులు. ధూళిపుడి వీర వెంకట సత్యనారాయణ(డి .వి .ఎస్ ) శ్రీమతి బ్రమరాంభ దంపతుల పెళ్లి రోజు ప్రతి సంవత్సరం డిసెంబర్-2 వ తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం బుధవారం (10,000/-) రూపాయలు అప్పనపల్లి,శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ కార్యనిర్వణాధికారి .ఎం .కే .టీ .ఎన్ .వర ప్రసాద్ మరియు ఆలయ ఛైర్మన్ శ్రీ. చిట్టూరి రామకష్ణ ,ధర్మకర్తల మండలి సభ్యులు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## ఏఎస్‌సీఎస్ సంస్థ ద్వారా పిల్లలకు బట్టల పంపిణీ




కూనవరం, ఫిబ్రవరి 1, మనం బ్యూరో: మండల పరిధిలోని య.పి.పి.ఎస్.శ్రీరాంపురం పాఠశాలలోని విద్యార్థులకు ఈ రోజు చిరాక్ ఇంటర్ నేషనల్ స్కూల్ సేవా సహకారంతో మరియు ఏ ఎస్ సి ఎస్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో కూనవరం మండలం లోని వెంకన్న గూడెం గ్రామం నందు పాఠశాల విద్యార్థులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్.అభిరామ్ పాల్గొని మాట్లాడుతూ ఏ ఎస్ సి ఎస్ సంస్థ , ఆరోగ్యం,వన సంరక్షణా కార్యక్రమాలు తీసుకుని గిరిజన గ్రామాల్లో పనిచేయడం అభినందనలు తెలియజేశారు.అదే విధంగా స్థానిక పాఠశాల హెడ్ మాస్టర్ పి.కన్నారావు మాట్లాడుతూ ఏ ఎస్ సి ఎస్-స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఉప్పు.వీరాబాబు 1996 సంవత్సరం నుండి బడి బయట పిల్లల ను బడిలో జాయినింగ్ అయ్యే విధంగా గ్రామ సర్వే నిర్వహించి బడి బయట పిల్లలను హాస్టల్ లోను, స్కూల్ లోను జాయిన్ చేస్తూ సహకారం అందిస్తున్నారు.ఈ రోజు మా పాఠశాల విద్యార్థులకు ఈ సంస్థ ద్వారా బట్టలు పిల్లలకు ఇవ్వటం జరిగింది మా పాఠశాల తరుపున కతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ సి ఎస్ సంస్థ డైరెక్టర్ ఉప్పు.వీరాబాబు ,కె.సాయి వికాస్,రాము,బయమ్మ, వెంకమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సలాది తులసి రావును ఫోన్‌లో పరామర్శించిన ఉచ్చిల రవి



కాట్రేనికోన, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ఉప్పాడి వైసిపి సీనియర్ నాయకు డు,సొసైటీ అధ్య క్షులు సలాది తులసి రావు మాత మూర్తి సలాది సత్యవతి( శతాధిక వద్ధురాలు )ఇటీవల మతి చెందారు. మాతవి యోగంతో బాధప డుతు న్న సలాది తులసిరావును ఉప్పాడి వైసీపీ సీనియర్ నాయకుడు ఉచ్చిల రవికుమార్ హైదరాబాద్ నుండి ఫోన్లో పరామర్శి ంచారు కుటుం బ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడుని ప్రార్థన చేసినట్లు అయన తెలిపారు.

# 19న బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్

గాంధీనగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ఈనెల 19న నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ నిర్వహిస్తున్నట్లు బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలిపారు. బీఎన్ఐ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో వ్యాపారాభివద్ధి లక్ష్యం గా రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహణకు సంకల్పించామని అన్నారు. ఏ రంగంలోనైనా నెట్వర్కింగ్ కీలక భూమిక పోషిస్తుందని, వ్యాపార రంగం లోనూ నెట్వర్కింగ్ ను విస్తతం చేయడం ద్వారా అద్భుత ఫలితాలను ఆవిష్కరించ వచ్చని చెప్పారు. వివిధ రంగాలకు చెందిన వారిని ఒక్కచోటికి చేర్చి, వారి నడుమ సుహ ద్భావ సంబంధాలను నెలకొల్పి, తద్వారా విస్త త వ్యాపార అవకాశాలను సష్టించేందుకు బీఎన్ ఐ ఏపీ కాన్క్లేవ్ అద్భుతమైన వేదికగా నిలుస్తు ందని అన్నారు. ఈ సదస్సుకు వాణిజ్యవేత్తలు, వైద్య నిపుణులు, ప్రతిష్టాత్మక సంస్థల్లోని ఉన్నత స్థాయి ఉద్యోగులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరవుతారని ప్రకటించారు. బీఎన్ఐ సభ్యులతో సహా మొత్తం 1500 మంది ప్రతినిధులను సదస్సుకు ఆహ్వానించినట్లు వివరించారు. చెన్నైకు చెందిన ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ అన్నాదురై ప్రసంగం ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు. వినియోగదారుల సేవలు, వ్యాపారంలో కొత్త తరహా విధానాల గురించి అన్నాదురై ప్రసంగిస్తారని తెలిపారు. సదస్సు ద్వారా వివిధ రంగాల వారిని ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు, వారి మధ్య వ్యాపార అనుబంధం సుదీర్ఘంగా కొనసాగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని జై దేశాయ్, విశాల్ దేశాయ్ చెప్పారు. సదస్సులో పరిచయమైన వారితో సభ్యులు తమ అనుబంధాన్ని కొనసాగించేందుకు వీలుగా మొబైల్ అప్లికేషన్ ద్వారా సభ్యులందరినీ అనుసంధానిస్తున్నామని వివరించారు. పలు ట్రేడ్ అసోసియేషన్లు, వ్యా పార సంఘాల నుంచి సదస్సుకు విశేష స్పంద న లభిస్తోందని, బీఎన్ఐ జాతీయ డైరెక్టర్లు ఈ సదస్సుకు అతిధులుగా హాజరవుతారని అన్నా రు. బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ టైటిల్ స్పాన్సరుగా బీజ్ నెట్వర్క్, కో-స్పాన్సరుగా సార్క్స్ మీడియా, అసోసియేట్ స్పాన్సరుగా లెన్ ట్రీ వ్యవహరిస్తున్నట్లు ప్రకటించారు. వ్యాపార విస్తతికి, వాణిజ్య అవకాశాల సష్టికి బీఎన్ఐ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ వేదికగా నిలుస్తుందని జై దేశాయ్, విశాల్ దేశాయ్ తెలియజేశారు. నెట్వర్కింగ్ కాన్క్లేవ్ పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నెట్వర్కింగ్ కాన్క్లేవ్ ఛైర్మన్ త్రినాథ్ నండూరి, కన్వీనర్ యడ్ల పార్థసారధి, కోర్ కమిటీ సభ్యుడు తిరుమల కుటుంబరావు పాల్గొన్నారు. కాన్క్లేవ్ కు సంబంధించిన వివరాలకు, రిజిస్ట్రేషన్ కోసం 8367577779 హెల్ప్ లైన్ నంబరుకు సంప్రదించాలని బీఎన్ఐ ప్రతినిధులు సూచించారు.



# కార్మికుల సంక్షేమానికే ప్రాధాన్యత

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 1, మనం న్యూస్ః రాజమండ్రి నగరానికి గౌరవప్రథ మెన, తలమానికమైన ఏపీ పేపర్ మిల్లును కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని, అదే విధంగా పేపర్ మిల్లు కార్మికుల కష్ట నష్టాలను చూడాల్సిన బాధ్యతా ఉందని ఏపీ పేపర్ మిల్లు కార్మిక సంఘం గౌరవాధ్య క్షుడు, వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. సోమవారం రాత్రి ఏపీ పేపర్ మిల్లు గేట్ ఎదురుగా ఏపీపీ మిల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీ భరత్ రామ్ ను పెద్ద ఎత్తున సత్కరించారు. తొలుత సీతంపేట జంక్షన్ నుండి పేపర్ మిల్లు వరకూ ర్యాలీగా పూలవర్షం కురిపిస్తూ ఎంపీ భరత్, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏపీ పేపర్ మిల్స్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టూరి ప్రవీణ్ చౌదరి తదితర నేతలను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్



మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కషి చేస్తున్నారని చెప్పారు. కార్మిక నిర్వాహకులకు, కార్మికులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలన్నదే సీఎం ఆశయమన్నారు. ఒక ఫ్యాక్టరీ ఉంటేనే మరొక ఫ్యాక్టరీ వస్తుందని, నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. కార్మికుల సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ కూడా చొరవ చూపాలని, అప్పుడే ఉత్పత్తి కూడా గణనీయం గా పెరిగి లాభాల బాట పడుతుందన్నారు. కార్మికుల సమస్య అంటే అది మేనేజ్మెంట్ సమస్యగా భావించాలన్నారు. ఏ సంఘ కార్మికుడైనా నాకు ఒకటేనని, ఎవరైనా సరే మీ సమస్యలు చెప్పదలచుకుంటే నేరుగా తన కార్యాలయానికి రావచ్చునని ఎంపీ భరత్ విజ్ఞప్తి చేశారు. ఫ్యాక్టరీ సమర్థవంతంగా నడవాలన్నా, కార్మికుల సంక్షేమానికైనా బలమైన కార్మిక సంఘం అధికారంలో ఉండాలన్నారు. బలమైన యూనియన్ ఏర్పాటు విషయంలో కూడా తాను బాధ్యత తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. సభలో ఏపీ పేపర్ మిల్స్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టూరి ప్రవీణ్ చౌదరి, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైఎస్సార్ సీపీ యూనియన్ కార్యదర్శి ఈశ్వర్ నారాయణ్, సమైక్య కార్మిక సంఘం అధ్యక్షుడు బుద్దాల మురళి, కార్యదర్శి ఎన్ ప్రకాష్, వైసీపీ నేతలు గిరజాల బాబు, పాలిక శ్రీను, ఎన్వీ శ్రీనివాస్, సప్పా ఆదినారాయణ, మార్గాని సురేష్, అరిగెల బాబు తదితరులు పాల్గొన్నారు.


# విజయవాడలో చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ సందడి

గాంధీనగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: విజయవాడ నగరంలో చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ సందడి చేసింది. తాను నిర్మాతగా హీరోయిన్ గా నటించిన పాప్ కార్న్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా గాంధీ నగర్ లోని ఒక హెటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న హీరోయిన్ అవికా గోర్ మాట్లాడుతూ పాప్ కార్న్ చిత్రం యువతను ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు సినిమాలో ఎక్కువ భాగం ఒక లిఫ్టులోనే చిత్రీకరించామని చెప్పారు లిఫ్ట్ లో జరిగే సన్నివేశాలు ప్రేక్షకులను కడప నవ్విస్తాయని ఆమె తెలియజేశారు. ఈ చిత్రం ఆద్యంతం ఒక ప్రేమ కథాంశం తో పాటు హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని ఆమె పేర్కొన్నారు. దర్శకుడు మురళి కొత్త దర్శకుడు అయినప్పటికీ ఈ చిత్రాన్ని ఒక ప్రతిభగల దర్శకుడు మాదిరిగా తీశారని ప్రతి సన్నివేశం ఎంతగానో అలరిస్తుందని పేర్కొన్నారుఇప్పటికే పాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని ట్రైలర్ టీజర్ కు విశేష స్పందన లభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. తదనంతరం హీరో సాయి రోనక్ మాట్లాడుతూ తాను నాలుగు చిత్రాలలో హీరోగా నటించానని తొలిసారిగా అవిక గోర్ లాంటి సీనియర్ హీరోయిన్ తో హీరోగా నటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ చిత్రం కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు.పాప్ కార్న్ చిత్రాన్ని యువతతో పాటు కుటుంబ సభ్యులందరూ కూడా చూసే చిత్రమని తెలిపారు పాటలకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చిందని, ఈ చిత్రంలో లిఫ్ట్ లో జరిగే సన్నివేశాలు ప్రతి ఒక్కరిని కడుపుబ్బ నవ్విస్తాయని ఒక మంచి చిత్రాన్ని చూసామని ఫీలింగ్ ప్రేక్షకులకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు కథనంతరం దర్శకుడు మురళీ మాట్లాడుతూ తను చాలా షార్ట్ ఫిలిం తీశానని అయితే




మొట్టమొదటిసారిగా పాప్ కార్న్ చిత్రాన్ని నిర్మించానని ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. లిఫ్టు లోనే ఎక్కువ చిత్రం తీశామని ఆ సన్నివేశాలు అందరినీ కడుపుబ్బ నవ్విస్తాయని చెప్పారు. తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో చిత్ర సహనిర్మాత చలపతి రాజు పాల్గొన్నారు.

## ప్రజారంజక బడ్జెట్ : రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు రావూరి సుధ



పాలకొల్లు, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: దక్షిణది రాష్ట్రాలకు అధికంగా నిధులు విడుదల చేస్తున్నట్లు నేటి బడ్జెట్ లో పేర్కొనడం పై రావూరి సుధ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో దిగువ తరగతి ప్రజలకు సమకాలిక ఆదాయ పన్ను పరిమితిని ఏడు లక్షలు పెంచడం తో అల్ప ఆదాయ వర్గాలకు,చిన్నపాటి ఉద్యగస్తులకు ఊరట నిస్తుందన్నారు.అదే విధంగా మహిళలను దష్టిలో పెట్టుకని వారికి కూడా లబ్ది చేకూరే విధంగా ప్రత్యేక పథకాలని రూపకల్పన చేసి మహిళల ఆత్మగౌరవానికి పెద్ద పీట వేశారన్నారు.కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఎనబయ్ కోట్ల మందికి ఇరవ్ఎనిమిది నెలల పాటు ఉచిత ఆహార పథకం అందించడంలో విజయం సాధించడమే కాక పొడిగింపు పై ని నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామన్నారు.అల్పాదాయ వర్గాలకు ఈ బడ్జెట్ ఊరటనిస్తుందని సుధ పేర్కొన్నారు.

## నిత్య అన్నదానం ట్రస్టుకు 25 వేలు విరాళం



మామిడికుదురు ఫిబ్రవరి 1 మనం న్యూస్ః ఫ్రెంచ్ యానం వాస్తవ్యులు కీ .శే. అన్యం సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి రత్నమాల మరియు కుటుంబ సభ్యులు వీరభద్రరావు, పార్వతి, శ్రీనివాస్ – మహాలక్ష్మి, రమణమూర్తి, సత్య వేణి ప్రతి సంవత్సరం జూలై -29 వ తేదీన అన్నదానం జరిపించు నిమిత్తం బుధవారం (25,000/-) రూపాయలు అప్పనపల్లి, బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ కార్యనిర్వణాధికారి ఎం .కే .టీ .ఎన్ .వర ప్రసాద్ మరియు ఆలయ ఛైర్మన్ . చిట్టూరి రామకష్ణ ,ధర్మకర్తల మండలి సభ్యులు . కొమ్ముల సూరిబాబు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ వరప్రసాద్ తెలియజేశారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి

- సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి
- ఏఆర్ డీ మొబలైజేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు





రాయచోటి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారు పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన మొబలైజేషన్ కార్యక్రమం బుధవారం తో ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా... ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్ నెస్ ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. ఏ.ఆర్ పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీరులవుతుందన్నారు. అందులో భాగంగానే యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. వృత్తిగత నైపుణ్యాల పెంపునకు, ఆర్ధిక క్రమశిక్షణ పై నిపుణులచే మొబిలైజేషన్ లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్ , పి.ఎస్ .ఒ లు, డ్రైవర్స్ , తదితర సిబ్బంది విధులు ఈకోవకు చెందినవే అన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెళకువలు సూచించారు. ఫైరింగ్ , డ్రిల్ , కవాతు, మాబ్ కంట్రోల్ , ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్ధవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీ మొబిలైజేషన్ పెరేడ్ ను క్రమశిక్షణతో చక్కగా చేశారని. మొబిలైజేషన్ ప్రక్రియ లో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు.మొబిలైజేషన్ ప్రక్రియలో నిర్వహించిన ఫైరింగ్ నందు అత్యుతమ ప్రతిబను కనపరచిన ఏ.ఆర్ సిబ్బందికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ వ్రాతీ. వి.బి. రాజ్ కమల్ గారు , ఏ.ఆర్ డి.ఎస్.పి మెహబూబ్ బాష, ఆర్.ఐ లు మహబూబ్ వలి, జావేద్ , పెద్దయ్య లు , ఆర్.ఎస్.ఐ. లు, ఏ.ఆర్.సిబ్బంది పాల్గొన్నారు.



## 9న జేకే వీధిలో కాఫీ రైతుల సదస్సు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఈ నెల 9వ తేదిన జికెవీధి మండల కేంద్రము లో జరుగు కాఫీ రైతుల సదస్సు జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాఫీ రైతులు హాజరై విజయవంతం చేయాలని ఎంపిటిసి అంపురంగి బుజ్జి బాబు పిలుపునిచ్చారు.అల్లూరి సీతారామరాజు జిల్లా జికెవీధి మండలం లంకపాకల,పనసపల్లి గ్రామంలలో కాఫీ రైతులు తో మాట్లాడుతూ ఆయన కాఫీ రైతులకి ప్రభుత్వం ద్వారా రావాల్సిన బకాయి, ప్రోత్సాహక నిధులు తక్షణమే రైతులు ఎకౌంట్లలో జమచేయాలని డిమాండ్ చేశారు.కాఫీ రైతుల సంక్షేమ సంఘం మండల కన్వీనర్ గెమ్మల రఘునాథ్ , ధర్మరాజు రవికుమార్, మరియు కాఫీ రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం చేసిన జనసేన శ్రేణులు



నందిగామ, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో): నందిగామ పట్టణం 16 వ వార్డులోగల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు లినిడిగంటి నాగేశ్వరరావులి ఇటీవల పలు సమస్యలతో తాళలేక ఆత్మహత్య చేసుకున్నా రు.ఈ విషయమై వారి కుటుంబానికి పార్టీ శ్రేణులు వెళ్లి పరామర్శించి, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి నియోజకవర్గ పార్టీ నుండి రూ.10,000/- తక్షణ సహాయం అందించారులి .నాగేశ్వరరావు గారి పిల్లల చదువుల రీత్యా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ 20 వ వార్డు కౌన్సిలర్ తాటి వేంకట కష్ణ, నియోజక వర్గ నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాటి శివ కష్ణ, పట్టణ పార్టీ వీర మహిళా విభాగం అధ్యక్షురాలు మేకపోతుల శ్రీ లక్ష్మి యాదవ్, ఉపాధ్యక్షులు కొమ్మవరపు నరసింహ స్వామీ, శ్రీనివాస్,వెంకట్,. తానూరి సైదులు, ప్రధాన కార్యదర్శి తెప్పలి కోటేశ్వర రావు, వంశీ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బళ్లారి విధానసభ స్థానానికి కేఆర్‌పీ అభ్యర్థిగా గాలి లక్ష్మీ అరుణ



బళ్లారి, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: 2023 విధానసభ (శాసనసభ) ఎన్నికల్లోమాజీమంత్రి,మైనింగ్ కింగ్ గాలి జనార్దన్ రెడ్డి నూతనంగా స్థాపించిన కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీకి గాలి జనార్దన్ రెడ్డి సతీమణి, లక్ష్మి అరుణను బళ్లారి సిటీ స్థానానికి అభ్యర్థిగా ప్రకటించింది. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, తన భార్య లక్ష్మి అరుణ, కూతురు బ్రాహ్మణితో కలిసిగంగావతి తాలూకా పరిధిలోని చారిత్రాత్మక స్థలమైన పంప సరోవరం సమీపంలో ఉన్న విజయలక్ష్మి దేవి, పరమశివుడు, మహిషాసుర మర్దిని, అలాగే విజయనగర సామ్రాజ్య స్థాపకులు విద్యారణ్య గురువులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గాలి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విధాన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బళ్లారి సిటీ స్థానానికి గాలి లక్ష్మి అరుణను పోటీలోకి దించుతున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ బళ్లారి సిటీ స్థానానికి అభ్యర్థిని ప్రకటించాలంటే కుస్తీలు పట్టేవారు, కానీ ఎన్నికల తేదీ ప్రకటన కాకముందే ధైర్యంగా గాలి జనార్దన్ రెడ్డి తమ నూతన పార్టీ అభ్యర్థి పేరు ప్రకటించడం నగరంలో ప్రధాన చర్చానియం అంశంగా మారింది.

## బాలుడి ఆరోగ్యానికి జగన్ ప్రభుత్వం చేయూత

రాయచోటి, ఫిబ్రవరి 01, మనం న్యూస్: రాయచోటి పట్టణం బోస్ నగర్ కు చెందిన ఖాదర్ వలీ కుమారుడు షేక్ మహమ్మద్ మూసా (4) గుండె జబ్బుతో బాధపడుచుండేవాడు. వైద్యానికి అధిక ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో నిరుపేదలైన ఖాదర్ వలీ స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు ఫయాజ్ అహమ్మద్ తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని కలసి తన బిడ్డ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తక్షణం స్పందించి మహమ్మద్ మూసా ఆరోగ్యపరిస్థితులను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 2.40 లక్షలు నిధులు మంజూరు చేస్తూ తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ కు ఎల్ ఓ సి మంజూరు చేశారు.ఎల్ ఓ సి లేఖను లబ్దిదార కుటుంబానికి బుధవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అందచేశారు.తమ కుమారుడి ఆరోగ్యం మెరుగునకు నిధులు మంజూరు చేసిన సీఎం జగన్,సహకరించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ లకు లబ్దిదార కుటుంభం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మదనపల్లె నియోజక వర్గ పరిశీలకులు హాబీబుల్లా ఖాన్,రియాజ్ , బూత్ కన్వీనర్ సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బుధవారం విజయవాడలో ని జాతీయ కార్యాలయంలో ని మాజీ ఎమ్మెల్యే రాయఛోటి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగ కలసి దుశ్శాలువా, బుకే తో సత్కరించారు. అనంతరం రమేష్ కుమార్ రెడ్డి చంద్రబాబు నాయుడు తో రాయచోటి నియోజకవర్గ పరిస్థితుల పై వివరించారు. నియోజకవర్గంలో చేపడుతున్న మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం విజయవంతం పై వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందను వివరించారు. చంద్రబాబు నాయుడు రమేష్ కుమార్ రెడ్డిని అభినందించారు ఇదేం ఖర్మ కార్యక్రమం ప్రజల్లోకి విశేషంగా తీసుకొనివెళ్లినందు అభినందించారు. పార్టీ కి కష్టపడుతున్న వారికి అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్న సీఎం జగన్

గాలివీడు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు సీఎం జగన్ కృషిచేస్తున్నారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గాలివీడు మండలంలోని కొర్లకుంట గ్రామ సచివాలయ నూతన భవన నిర్మాణ ప్రారంబోత్సవ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు.కొర్లకుంట గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించడం అభినందనీయమన్నారు.

## వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం జగన్

గాలివీడు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వైద్యరంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం గాలివీడు మండలం కొర్లకుంటవిలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లును ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఇందులో బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లును నియమించారన్నారు. ఈ క్లినిక్ లో12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు.


## పట్టణ నిరుద్యోగులకు శుభవార్త.. 3న జాబ్ మేళా

ముమ్మిడివరం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 3 వ తేదీ శుక్రవారం ఉ.9.00 ల నుండి ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏపీ ఎస్ ఎస్ డి సి , ఎస్ ఇ ఈ డి ఏ పి, ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ వారి సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జాబ్ మేళా నిర్వహించబడునని ముమ్మిడివరం నగర పంచాయతీ కమీషనర్ జి లోవరాజు తెలిపారు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమో, ఏదైనా డిగ్రీ, బీటెక్ అర్హతలు కలిగిన నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అయన కోరారు.


## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జెట్టి సినిమా హీరో యంగ్ తరంగ్ కార్యక్రమం నిర్వహణ



రాయచోటి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెట్టి సినిమా హీరో , 100 డ్రీమ్స్ ఫౌండేషన్ చైర్మన్ మరియు మోటివేషనల్ స్పీకర్ కృష్ణ మన్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించాలంటే యువత క్రమశిక్షణ, నిజాయితీ వంటి లక్షణాలను అలవర్చుకొని విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను అధిరోహించా లని సూచించారు. జాతి నిర్మాణానికి ప్రశ్నించే హక్కు, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని వివరించారు. కులమతాలకు అతీతంగా వృత్తులను ఎన్నుకొని నైపుణ్యం సాధించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. యువత రక్త దానం, అవయవ దానం, ఓటు హక్కు వినియోగం వంటి అంశాలపై సామాజిక అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టాలు, సమస్యలు, సవాళ్లకు కఠిన నిర్ణయాలు తీసుకోకుండా పరిష్కార దిశగా ఆలోచించి ముందడుగు వేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మన్యం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## యల్‌బీఆర్‌సీఈ అధ్యాపకుల, విద్యార్థుల ప్రతిభ



మైలవరం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): యల్ .బి.ఆర్.సి.ఇ అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభ ఐ.ఐ.టి లు మరియు ఐ .ఐ.యస్.సి కలసి యన్.పి.టి.ఇ.యల్ (నాపిటల్ ) సంస్థ ను ప్రారంభించారు. దీని ద్వారా వారు ఆన్ లైన్ లో అనేక కోర్సులను (మోక్స్ మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సు ) ప్రవేశ పెట్టినారు. ఆన్ లైన్ ద్వారా పరీక్ష లు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువ పత్రములు అంద చేయు చున్నారు. ఈ ధ్రువ పత్రములకు ఉద్యోగ సమయంలో ప్రాధాన్యత కల్పించడమైనది . దీని ద్వారా నాలెడ్జ్ మరియు నైపుణ్యం ను వద్ధి చేసుకొనవచ్చును. యన్.పి.టి.ఇ.యల్ సంస్థ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వారు అవగాహన ఒప్పందం ను కుదుర్చుకొని, పరస్పరం మద్దతు చేసుకొనుచు వనరులను ఉపయోగించుకొని ఒకరి ద్వారా మరొకరు ఆయా కోర్సులలో నైపుణ్యం ను పెంచుకోనుచున్నారు. యన్.పి.టి.ఇ.యల్ (నాపిటల్ ) వారు 2022 అక్టోబర్ 29,30వ తేదిలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరిక్షలలో అధ్యాపకుల మరియు విద్యార్థుల ప్రతిభా పాటవాలకు గాను ఎల్బిఆర్సిఇ నాపిటల్ లోకల్ చాప్టర్ కు ''ఏ'' (ఆల్ ఇండియాలో 79వ ర్యాంక్) గ్రేడ్ ను యన్.పి.టి.ఇ .యల్ వారు ఇచ్చినారు. వివిధ విభాగముల అధ్యాపకులు మరియు విద్యార్థులు 435 మంది ఉత్తీర్ణులై అందులో 10 మందికి టాపర్ లు గా, 6 మందికి (ఎలైట్ ం గోల్డ్),149 మందికి (ఎలైట్ ం సిల్వర్ ), 175 మందికి (ఎలైట్) ,105 మందికి ధ్రువ పత్రములు పొందినారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హరినాధ రెడ్డి , డా యమ్ .శ్రీనివాస రావు , మరియు ఎల్బిఆర్సిఇ నాపిటల్ లోకల్ చాప్టర్ స్పోక్ జె.వి.పవన్ చంద్, ఈ.ఈ.ఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అభినందించారు. స్పోక్ జె.వి.పవన్ చంద్ ఐ.ఐ.టి వివిధ ప్రొఫెసర్ల చే ఈ అవార్డును అందుకున్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన మీనా



కుప్పం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: కుప్పం మండలంలోని అడవి బుదుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మీనా పదవ తరగతి విద్యార్థిని జనవరి 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కడప జిల్లా ఎర్రగుంట్ల క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్ 17 బాలికల విభాగంలో ఫుట్ బాల్ క్రీడ నందు అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నాగేశ్వర్ మరియు వ్యాయామ దర్శకుడు (పిడి )సతీష్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.

## చిత్తూరు పార్లమెంట్ ఇన్‌చార్జిగా కలికిరి నారాయణ స్వామి



పాకాల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ చిత్తూరు పార్లమెంట్ కు హాత్ సే హాత్ అభియాన్ యాత్ర కో ఆర్డినేటర్ గా కలికిరి నారాయణ స్వామిని నియమించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు ఈమేరకు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కలికిరి నారాయణ స్వామి మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలోని నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతం చేస్తానని, తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నమ్మకాన్ని వమ్ము చేయనని, పీసీసీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన సామాన్యులకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు రిక్త హస్తాలు చూపించారని, ప్రత్యేక హోదా ఊసే లేదని విమర్శించారు. అన్ని వర్గాలు బాగుండాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.

## మైనా స్వామికి అరుదైన గుర్తింపు



తిరుపతి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: చరిత్ర-సంస్కృతి రంగాలకు తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా లండన్ కేంద్రంగా పనిచేస్తున్న 'బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్' అంతర్జాతీయ సంస్థ ప్రశంసా పత్రాన్ని బెంగళూరులో అందించినట్టు చరిత్రకారుడు- శాసనాల పరిశోధకుడు శ్రీ మైనాస్వామి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగళూరు ప్రెస్ క్లబ్లో శనివారం జరిగిన కార్యక్రమంలో బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్ కర్ణాటక ఉపాధ్యక్షులు శ్రీమతి వసంత కవిత ప్రశంసా పత్రాన్ని బహూకరించారు. లేపాక్షి జాతీయ సదస్సును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన తరువాత మైనాస్వామికి ఆ గుర్తింపు ఇస్తున్నట్టు ఆమె ప్రకటించారు. గత సంవత్సరం డిసెంబర్లో లేపాక్షి వీరభద్రాలయ వైభవం- 'యునెస్కో' శాశ్వత గుర్తింపు ఆవశ్యకత జాతీయ సదస్సు లేపాక్షి లో నిర్వహించారు. ఈ సదస్సులో పలు విశ్వ విద్యాలయాలకు చెందిన ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, చరిత్ర కారులు పాల్గొన్నారు. విజయనగర సామ్రాజ్యం, కృష్ణదేవరాయల కాలంలో తెలుగు వైభవం అనే అంశంపై ముఖ్యంగా సదస్సులు నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా పలు సదస్సులు నిర్వహించారు. ఆయన 30 ఏళ్లుగా చరిత్ర సంస్కృతి పై ఎన్నో పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. మైనాస్వామి రచించిన విజయనగర సామ్రాజ్యం వైభవానికి ప్రతీక 'లేపాక్షి' అనే పుస్తకాన్ని కి మంచి ఆదరణ లభించింది. విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక వైభవం పై ఆంగ్లంలో మైనాస్వామి రాసిన పరిశోధక పుస్తకం ఢిల్లీలో త్వరలో విడుదల కానుంది.

## లలితా జువెల్లరీ 46వ షోరూంను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి, రోజా



చిత్తూరు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: లలిత జువెల్లరీస్ సంస్థ ఛైర్మెన్ కిరణ్ దంపుతులు వారిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. మంత్రి రోజా మాట్లాడుతూ నగలంటే ఇష్టపడని మగువ ఉండదని , కుల మత పార్టీ పేద ధనిక తారతమ్యాలు లేకుండా అందరూ మెచ్చేది పసిడి మాత్రమేనని అన్నారు. తాను సినీ నటి గా ఉన్నప్పటి నుండి లలితా జువెల్లరీ కష్టమర్ అని ఆమె అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ నాణ్యతకు మరో పేరు లలితా జెవెల్లరీ అని కొనియాడారు. డబ్బులు ఊరికే రావు అన్న ఒక్క డైలాగ్ తో తమ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిన కిరణ్ మరొక్క మారు తన మార్క్ డైలాగ్ లతో అందరిని ఆకట్టుకొన్నారు. ఆయనతో సెల్ఫీలు దిగడానికి కష్టమర్లు ఎగబడ్డారు.

## కృష్ణావతారంలో లక్ష్మి జనార్ధన స్వామి



రావుసముద్రం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండల కేంద్రంలో కలిసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఐదవ వరోజు వేకువ జామున స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణ నిర్వహించి శ్రీ కృష్ణవతారం అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం బుధవారం వారం ఇచ్చారు.అనంతరం ఆలయ అర్చకులు తోమాల సేవ ఊంజల సేవ నిర్వహించారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హరికథ కాలక్షేపం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్, కులశేఖర్ బటర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం

- ఏ ఒక్క బాల్య వివాహం కూడా జరగరాదు
- జిల్లా కలెక్టర్
- బ్రహ్మోత్సవాల విజయవంతానికి సమన్వయంతో కృషి చేద్దాం
- ఆలయ ఛైర్మన్
- బ్రహ్మోత్సవాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ






తిరుపతిటౌన్/శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: సామాన్య భక్తులకు ప్రాధాన్యతగా, మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణం , గిరిప్రదక్షిణ రోజుల్లో భక్తు లు అధికంగా రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలలో వివిధ అవసరాలను వివరించి అధికారులకు ప్రత్యేక సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఆలయ స్వామినాథ్ గురుకుల్ ఆలయ సాంప్రదాయాలను వివరించారు.బుధవారం ఉదయం 11.00 గం.లకు త్రినేత్ర అతిథి గృహములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు – 2023 నిర్వహణపై జిల్లా కలెక్టర్ , ఎస్. పి పరమేశ్వర రెడ్డి వారు ఆలయ ఛైర్మన్, ఈ ఓ సాగర్ బాబు ,ఆర్డీఓ కనక నరసారెడ్డి, పాలక మండలి సభ్యుల తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, పడ్డ ఇబ్బందులు గుర్తించి వాటిని అధిగమించి ఘనంగా నిర్వాహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మునిసిపల్ , పంచాయితీ రాజ్ శాఖలు సమన్వయంతో పూర్తిస్థాయిలో నగరం, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీరు, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత, పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలని అన్నారు. ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలిగితే భక్తులకు సమాచారం పూర్తిగా తెలుస్తుంది. అన్నదానం వంటివి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు కావాలని అన్నారు.

రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్, పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి అన్నారు. బాల్యవివాహాలు జరగకుండా ఐసిడిఎస్, పోలీస్ ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. 18న లింగోద్భవం, మహాశివరాత్రి ప్రత్యేక బందోబస్తు, భద్రత ముఖ్యమని అన్నారు. మెడికల్ క్యాంపు లు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. ఆర్టిసి బస్సులు భక్తుల సౌకర్యం సరిపడా ఉండాలి, వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ వుండాలి, విద్యుత్ అంత రాయం కలగరాదు అన్నారు. కమాండ్ కంట్రోల్‌లో అన్ని శాఖల అధికారులు వుంటే సమస్య వచ్చిన వెంటనే పరిష్కారానికి అవకాశం వుంటుందని అన్నారు. ఫైర్ అధికారులు దేవాలయంలో అన్ని పరికరాలు సర్టిఫై చేయాలి అన్నారు. జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ జరగాలి, ఆలయ సిబ్బంది, అధికారులకు గుర్తింపు పాసులు వుండాలి, లేకుంటే అనుమతి వుండదు అని, నిర్దేశించిన సమయాల్లో ప్రోటోకాల్ దర్శనాలు అనుమతి వుంటుందని అన్నారు. కమాండ్ కంట్రోల్, అవసరమున్న చోటల్లా సి సి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళా పోలీస్ సహకారంతో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్. పి. లు అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ సమన్వయ సమావేశంలో పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు , ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధు చొరవతో గిరిపుత్రులకు తీరిన 40 ఏళ్ల నాటి కల



వైఎస్ఆర్సిపి నాయకులు అల్లయ్య, ఎంపీటీసీ నరసింహులు, చెంగల్రాయలు, రఘు, భాస్కర్ రెడ్డి, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు

తొట్టంబేడు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండలంలోనీ చిట్టత్తూరు పంచాయతీలో ఉన్న గణపతి ఎస్టి కాలనీ వాసులు గత 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు.ఎంతోమంది నాయకులు,అధికారులు చుట్టూ కాళ్ల అరిగేలా నా ఫలితం లేకుండా పోయింది. గిరిజన కాలనీ వాసులు తమ సమస్యలను శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆయన వెంటనే స్థల ధృవీకరణ పత్రాలు ఇప్పించవలసినదిగా మండల తాసిల్దార్ ను కోరారు.అధికారులు సానుకూలంగా స్పందించి గిరిజన కాలనీ వాసులకు స్థల ధృవీకరణ పత్రాలు ఎమ్మెల్యే కుమార్తె మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి చేతుల మీదగా అంద జేసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాటాడుతూ తమ సమస్యలను ప్రజా ప్రతినిదుల దగ్గరికి అధికారుల దగ్గరికి తీసుకెళ్లినప్పటికీ న్యాయం జరగలేదని ఒక పర్యాయం ఎమ్మెల్యే బియ్యపు మదుసూదన్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లడం వెంటనే స్పందించి తమకు న్యాయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్టత్తూరు సర్పంచ్ కృష్ణమూర్తి,

## సమైక్య స్ఫూర్తికి రాజ్యాంగం తార్కాణం

- సినీ హీరో మాన్యం కృష్ణ



కురబలకోట, ఫిబ్రవరి 1, మనం న్యూస్: విభిన్నమైన, పటిష్టమైన మన దేశ రాజ్యాంగం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకుంది.. ఈ సమైక్య స్ఫూర్తి తో సంఘటిత దేశ భావనతో ఏటా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని సినీ హీరో, 100 డ్రీమ్స్ సంస్థ అధ్యక్షులు మాణ్యం కృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గోల్డెన్ వాలీ కళాశాలలో యువ తరంగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాణ్యం కృష్ణ మాట్లాడుతూ యువతకు, సాధారణ ప్రజానీకానికి చట్టాలపై, రాజ్యాంగం పౌరులకు కలిపిస్తున్న హక్కులు, బాధ్యతల పట్ల ప్రజలను చైతన్య పరచాలనే లక్ష్యంతో యువతరంగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆర్థిక సంస్కరణలు దేశ పురోగతికి దోహదం చేస్తుందని వెల్లడించారు. రాజ్యాంగ పత్ర తయారీలో అద్భుతమైన మేధా సంపన్నులు ఉండటం మన అదృష్టమని వివరించారు. అసాధారణమైన నాటి స్త్రీలు, పురుషులు కొత్త ఉదయం కోసం ముందు నిలిచారని పేర్కొన్నారు. వారంతా ప్రతి అధికరణం, ప్రతి వాక్యం, ప్రతి పదం ప్రజల శ్రేయస్సుకు దోహదకారిగా ఉండాలన్న దృష్టితో ప్రజల తరపున ఆలోచించి రాజ్యాంగ రూప కల్పన చేశారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా నిర్మాణ సంఘానికి అధ్యక్షులుగా ఉండి రాజ్యాంగ పత్రా నికి తుది రూపం ఇచ్చారన్నారు. ప్రజా స్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, సమా నత్వం, సౌభ్రాతృత్వం మన గణతంత్రానికి పునాదిగా నిలు స్తున్నాయన్నారు. ఈ విలువలు మనకు వారసత్వమని పేర్కొ న్నారు. ప్రాథమిక హక్కులకు, పౌరుల ప్రాథమిక విధులకు మన రాజ్యాంగంలో ముఖ్యమైన స్థానం వుందన్నారు. సమాజాన్ని మరింత భాధ్యతాయుతంగా, చైతన్య వంతంగా మార్చడానికి తమ వంతు భాధ్యతగా స్వీకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలను రాయలసీమ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించ నున్నట్లు తెలియజేశారు.

## రాజంపేట పార్లమెంటు బీజేపీ కార్యవర్గ సమావేశం



మదనపల్లి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: రాజంపేట పార్లమెంటు జిల్లా కార్యవర్గ సమావేశం మదనపల్లి నందు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ వి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు, ఈ సమావేశమునందు జిల్లా రాజకీయ పరిస్థితుల మీద చర్చించి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జిల్లాలో జరుగుతున్న అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఒకటవ్వాలని పిలుపునిచ్చారు. జిల్లాలో జరుగుతున్న భూ అక్రమాలు ఇసుక దోపిడీ,అక్రమ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వైసీపీ ప్రభుత్వాన్ని సాగనింపాలని పిలుపునిచ్చారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా చంద్రబాబు జగన్ ఇద్దరు దొందే దొందేనని నరేంద్ర మోడీ నాయకత్వంలో డబల్ ఇంజన్ పాలన మన రాష్ట్రంలో రావాలని తెలియజేశారు. ప్రత్యేకంగా పుంగనూరు పీలేరు నియోజకవర్గాలలో వైసీపీ వ్యతిరేకులపై దౌర్జన్యాలను అరికట్టాలని జిల్లా పార్టీ పిలుపునివ్వడమైనది జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో కనీస వసతులు కూడా లేని దుస్థితి నెలకొందని అన్ని సచివాలయ ఉద్యోగులతో చేయించాలని ఒక ఎత్తుగడవేసిన వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని భారతీయ జనతా పార్టీ రాజంపేట పార్లమెంటు జిల్లా తెలియజేసింది.మదనపల్లిలో వంకలు వాగులను సైతంకబ్జా చేస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రాంతీయ కుటుంబ పార్టీ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని రాజంపేట పార్లమెంట్ అభివృద్ధి అసాధ్యమని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోదుగుంట రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ రాజు, చీరల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు భగవాన్, రూరల్ అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పనినే దైవంగా భావించి పనిచేస్తే పేరు అదే వస్తుంది

- ఎంఈఓ బాబ్జి



పాకాల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: పనినే దైవంగా భావించి పని చేస్తే పేరు అదే వస్తుందని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. జనవరి 26వ తేది గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా పాకాల మండలం అచ్చమ్మ అగ్రహారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాకాల ఎంపిడిఓ. కార్యాలయంలో ఆయనకు సన్మాన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లోకనాథం, జడ్పిటిసి వంగా పద్మజా రెడ్డి పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ పనిలో దేవుడ్ని చూసిన వ్యక్తి జార్జ్ అని అందుకే జిల్లాలోనే ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ నాడు నేడులో పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చి దిద్దినారన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడను నిర్మిచడంలో కూడా కష్ట పడ్డారని తెలిపారు. విద్యార్థుల రోలును పెంచడంలో తమ వంతు కృషి చేశారన్నారు. యమ్.ఈ.ఓ.మాట్లాడుతూజార్జ్ కృషి వల్లే అచ్చమ్మ అగ్రహారం పాఠశాల అంటేనే రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందిన పాఠశాల అని అన్నారు.మీరు అందరూ కూడా బాగా పనిచేసి మండలానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు.అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గోపి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీ అవగాహనా కార్యక్రమం

- హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు



తొట్టంబేడు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: కుష్ఠ వ్యాధి రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేద్దాం కుష్ఠ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం చేయి చేయి కలిపుదాం కుష్ఠ వ్యాధిని గత చరిత్రగా మార్చేద్దాం అంటూ మండలంలోని సాంబయ్య పాళెం గ్రామంలో సర్పంచ్ సుజాతమ్మ పాఠశాలలో హెడ్మాస్టర్ మంగీలాల్ అవగాహనా కార్యక్రమం జరిగింది. మైక్రో బాక్టీరియంలెప్రె అనే సూక్ష్మజీవి కారణమని, దగ్గులు, తుమ్మల ద్వారా ఇది వ్యాపిస్తుందని, ఈ వ్యాధి శరీరంలో బయట పడటానికి 5 నుంచి 7 సంవత్సరాలు వరకు పట్టవచ్చని శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు, రాగిరంగు మచ్చలు,లావుగా మారిన, నొప్పితో కూడిన నరములు గాని, కాళ్ళు లేదా చేతుల కండరాలలోని బలహీనత, తిమ్మిర్లు, నొప్పి తెలియని పుండ్లు, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం, ముక్కు, చెవి తమ్మెలు మందంగామారి వుండడం, శరీరంపైగానీ, చెవితమ్మెలపై గానీ బుడిపెలు ఉండటం, కాలి పాదాలకు ఎండవేడిమిగానీ, పదునైన వస్తువులవలన ధ్భర్ఘుకలిగే గాయాలుగానీ తెలియక పోవడం, నూనె రాసినట్లు నిగనిగలాడే చర్మం వుండడం వంటి లక్షణాలు ఏవి వున్నా... స్వయంగా ఎవరికి వారే తెలుసుకునేలా ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి తెలియజేస్తూ కుష్ఠ వ్యాధి నిర్ధారణకై పరీక్షించడం, స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలపారు. వీటిలో ఏలక్షణం వున్నట్లు అనుమానం కల్గినా అలాంటి వారు ఆశాకార్యకర్త, ఎఎన్ఎం, యంఎల్ హెచ్పీ లకు తెలిపి ఆలస్యం చేయకుండా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఉచితంగా మందులు, పొందాలని తెలిపారు.అంతే కాకుండా హెల్త్ సూపర్వైజర్ కామరాజు గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో హాజరైన గర్భవతులు, బాలింతలకు పరిశుభ్రత, పోషకాహారం, వ్యాధినిరోధక టీకాలు, ఫ్రైడే డ్రైడే ఆవశ్యకత గురించి వివరించారు.పై కుష్ఠ నివారణ అవగాహనా కార్య క్రమంలో హెడ్మాస్టర్ మంగీలాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఎఎన్ఎం ఇందిర,ఆశాకార్యకర్త సుమలత పాల్గొన్నారు..

## టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి

- ఫిబ్రవరి 2న పరిపాలనా భవనం మైదానంలో ప్రారంభం

తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 1, మనం న్యూస్: టిటిడిఉద్యోగుల వార్షికక్రీడాపోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 2వ తేదీ గురు వారం ఉదయం 10.30 గంటలకు తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో క్రీడల ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ పోటీలు ఫిబ్రవరి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్లు, పోటీ షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేయడం జరుగుతుంది. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితరక్రీడలు ఉన్నాయి.పరేడ్ మైదానంతో పాటు రిక్రియేషన్ హాల్, ఎస్వీ హైస్కూల్ మైదానం, ఎస్వీ జూనియర్ కళాశాల మైదానం, ఎస్వీ ఆరట్స్ కళాశాల మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. టిటిడి సంక్షేమ విభాగం డిప్యూటీ ఈఓ స్నేహలత క్రీడల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళితే విజయం తథ్యం

- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ధర్మవరం. ఫిబ్రవరి 1, మనం న్యూస్: ప్రతి విద్యార్థి ఓ లక్ష్యముతో ముందుకు వెళితే విజయము తథ్యమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని సంజయ్ నగర్ బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతి ఉపహార వ్యవస్థ ఏర్పాటుకు కమిషనర్ విచ్చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాలన్నారు. ఆటపాటలకు స్వస్తి పలికి, ఏకాగ్రతతో, ఇష్టంతో చదవాలన్నారు. అప్పుడు విజయం తప్పక లభిస్తుందన్నారు. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమన్నారు. ఉపాధ్యాయులు కూడా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల ఓ మంచి గుర్తింపును పొందిందని అయన గుర్తు చేశారు. తల్లిదండ్రులే ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. దాతల ద్వారా విరాళాలు సేకరించి, విద్యార్థులకు ఆకలి బాధ లేకుండా హెచ్ఎం.. చర్యలు తీసుకోవాలని అయన సూచించారు. అనంతరం హెచ్ఎం ఉమా పతి ఎంఈఓ సుధాకర్ నాయక్,కౌన్సిలర్లు నీలూరు వెంకటరాముడు, కేతా లోకేష్, మాజీ కౌన్సిలర్ బిరేఎర్రి స్వామి, విద్యా కమిటీ ఛైర్మన్ రమణ, వైస్ ఛైర్మన్లు నూర్జహాన్, బాబ్జాన్, ఉపాధ్యాయ బృందం కలిసి మునిసిపల్ కమిషనర్ మల్లికార్జునను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ నాయక్, హరి శంకర్, మహేశ్వర్ రెడ్డి, శివరత్న, లావణ్య ,సుజాత, గీత, మంజుల, విజయలక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి రజిత మహోత్సవం..

**రజితోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల రాంకుమార్...**



గోరంట్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: గోరంట్ల పట్టణంలో వెలసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గోరంట్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవాంబ అమ్మవారిని ప్రతిష్ట చేసి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఫిబ్రవరి 1వ తేదీ అనగా బుధవారం నుండి మూడవ తేదీ శుక్రవారం వరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో రజిత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, యజ్ఞాలు,హోమాలు, సాంస్కృతి కార్యక్రమాలు, అమ్మవారి జీవిత చరిత్ర విగ్రహరూప ప్రదర్శన, తీర్ధ ప్రసాదాల వినియోగం, అభినందన సభ తదితర మొదలైన కార్యక్రమాలన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా31వ తేదీ మంగళ వారం సాయంత్రం 54 జంటలతో 108 మంది ఆర్యవైశ్యు లలో పురోహితుల నడుమ గోరంట్ల చిత్రావతి నదిలో మంగళవారం సాయంత్రం ప్రత్యే క పూజలు నిర్వహించి, గంగను తీసుకుని ర్యాలీగా శ్రీవాసవి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుధవారం ఆరు గంటల 45 నిమిషాల నుండి అఖండ దీపారాధన, గోపూజ,వేద పఠనం, సత్యావాచనం, దేవతానంది రక్షాబంధన పూజ, పంచగవ్య పూజ,ప్రాసన,ప్రోక్షణ,కలసస్తాపన, ఆవాహనాది పూజలు,పారాయణం,అమ్మవారి జీవిత చరిత్ర విగ్రహ రూపంలో ప్రదర్శన కార్యక్రమాలతో ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి,అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కలవల రాంకుమార్ హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముఖ్య అతిథులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మ్యూజియంలో ఏర్పాటు చేసిన అమ్మవారి జీవిత చరిత్రకు సంబంధించిన దేవతామూర్తుల స్టాల్స్ ను మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి కు వివరాలను తెలుపుతూ మ్యూజియంలో ఏర్పాటు చేసిన మినీ హాల్లో అమ్మవారి జీవిత చరిత్ర ప్రదర్శనను తిలకించారు.

తదనంతరం ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు దొంతి సూర్యప్రకాష్, అధ్యక్షుడు బలరాం గుప్త ఆధ్వర్యంలో అభినందం అభినందన సభ, ఆర్యవైశ్య మహిళల కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..సాయంత్రం ఆరు గంటల నుండి ప్రదోసకాల పూజలు, చతుర్వేది పారాయణాలు, శ్రీ సహస్ర మోదక గణపతి హోమం,మణిద్వీప వర్ణమా హావనం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండల వైసీపీ నాయకులు, శ్రీ ఆర్యవైశ్య సంఘం నాయకులు, శ్రీ ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,ఆర్యవైశ్య యువతీ మహిళా సంఘం సభ్యురాళ్ళు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించండి

**ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం**



కణేకల్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాయలసీమ హక్కుల లో భాగంగా అనంతపూర్ సెంట్రల్ యూనివర్సిటీకి నిధులను కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ 2014 విభజన చట్టంలోని రాయలసీమ హక్కుగా వచ్చినటువంటి అనంతపూర్ సెంట్రల్ యూనివర్సిటీకి 2016 నవంబర్ లో డీపీర్ లో చెప్పిన విదంగా తక్షణమే కర్తవ్యం గా మొత్తం 902 కోట్లకు పైగా నిధులను కేటాయింపు అవసరమని ఈ నిధులను దశల వారీగా కేటాయిస్తామని డీపీర్ ని ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగానే రాష్ట ప్రభుత్వం అనం తపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలంలోని జంతలూరు గ్రామం దగ్గర రైతుల నుంచి 495 ఎకరాలు యూనివర్సిటీ కోసం కేటాయించడం జరిగింది. ఇందులో నూతన భవనాలను నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రహరీ గోడల నిర్మించడానికి 9 కోట్లకు పైగా నిధులను కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు దానిని కూడా పూర్తి చేసిన పాపాన పోలేదు.కనుక, రేపటి నుంచి జరగబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో నూతన భవనాలను నిర్మించుటకు బడ్జెట్లో నిధులు కేటాయించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రస్తుత మరియు భవిష్యత్తు యూనివర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న అద్దె భవనాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక ఇతర రాష్ట్రాల నుంచి చదువు కొరకు వచ్చినటువంటి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. నిజానికి,టీచింగ్ స్టాప్ 49 మంది,నాన్ టీచింగ్ స్టాప్ 51 మంది అవసరం ఉన్నా ఇంతవరకు భర్తీ చేయలేదు. 2016 నవంబర్ కేంద్రం సమర్పించిన డీపీర్ లో చెప్పిన విధంగా 2023 కంతా పూర్తిగా భవనాలు నిర్మించి, నూతన భవనాల్లో అడ్మిషన్లు చేపట్టి, బోధన తరగతులు ప్రారంభం చెయ్యాలి కానీ, ఇప్పటి వరకు అసలు రెగ్యులర్ రిజిస్టార్ ని కూడా నియమించ లేదంటూ రాయలసీమ పట్ల కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతుంది. కనుక, పి డి ఎస్ యు,గా ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఖండిస్తున్నామని, లేకుంటే రానున్న కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించి నూతన భవనాన్ని పూర్తి చేయాలి, పూర్తిస్థాయిలో స్టాప్ ని రిక్రూట్ చేయాలి అని డిమాండ్ చేసారు.నిధులు కేటాయింపు జరగనియెడలకచ్చితంగా సెంట్రల్‌యూనివర్సిటీ విద్యార్థులను కలుపుకొని , ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘౌ గా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అనీ రాయదుర్గం డివిజన్ కార్యదర్శి మల్లెల ప్రసాద్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామని మీడియాకు తెలిపారు.

## ఉప సర్పంచ్ భర్త భౌతిక దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే...



గోరంట్ల, ఫిబ్రవరి 01 మనం న్యూస్: గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ ఉపసర్పంచ్ శివమ్మ భర్త అంజినప్ప మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ మృతుడు అంజినప్ప నివాసం వద్దకు చేరుకొని అంజినప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ గంగప్ప,పంచాయితీ కన్వీనర్ గోవింద్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, సామర్లపల్లి రాము తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కార్యాలయాన్నే నివాసంగా మార్చిన ప్రభుత్వ వ్యవసాయ అధికారి



అగలి, ఫిబ్రవరి 01 మనం న్యూస్: నియోజకవర్గంలోని అగళి మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న శ్రీరామ్ నాయక్ కార్యాలయాన్నే నివాసంగా మార్చేశాడు. అందువలన అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళకు తలనొప్పిగా మారింది. దీనితో మహిళా ఉద్యోగులు ముఖ హాజరు వేయాలంటే కార్యాలయం బయటే వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ అధికారి ఉదయం కార్యాలయం పనివేళల్లో ముఖ హాజరు వేసిన తర్వాత స్నానం చేసి ఆ తర్వాత ప్రజలకు హాజరవుతున్నారు. ఈ తతంగం వలన మహిళా ఉద్యోగులకు, ఇటు ప్రజలకు అసౌకర్యం ఏర్పడిందని పలువురు ప్రజలు పరోక్షంగా వాపోతున్నారు. ఇదే విషయం గతంలో కూడా ప్రజలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లిన కూడా ఏమాత్రం స్పందన లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక వ్యవసాయ అధికారి శ్రీరామ్ నాయక్ ను వివరణ కోరగా ఇలా కార్యాలయంలోనే నివాసం ఉండవచ్చునని తెలిపారు. అయినా ఇది నా స్వంత విషయం నాకు ఇష్టం వచ్చినట్టు ఉంటాను మీరు అడగడానికి సంబంధం లేదని, నేను 24 గంటలు కార్యాలయానికి భద్రతగా ఉంటానని అందువలన మీరు నన్ను ప్రశ్నించే అధికారం లేదని విరుచుకుపడ్డాడు.

## పూర్వపు ఉపాధ్యాయులకు ఘన సన్మానం




నల్లచెరువు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: నల్లచెరువు మండలం నడింపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు గతంలో పూర్వపు ఉపాధ్యాయులుగా సేవలందించినటువంటి మధుసూదన్ రావు కి ఇక్కడ ప్రస్తుతం సేవలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు షబ్బీర్ మరియు ఇంద్ర ప్రసాద్ ఇరువురు కలసి గ్రామస్తుల సహాయంతో మధుసూదన్ను ఘనంగా సత్కరించడం జరిగినది .ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండల్ విద్యాశాఖ అధికారీ తిరుపాల్ నాయక్, తలుపుల మండలం విద్యాశాఖ అధికారి వెంకట రాముడు, కాంప్లెక్స్ చైర్మన్ సుబ్బి రెడ్డి, మండలంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## దేవుని మాన్యంలో అక్రమంగా నిర్మించిన తెదేపా కార్యాలయం ని తొలగించండి



రాప్తాడు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): మండల కేంద్రంలో పండమిటి వెంకటరమణ స్వామి దేవుని మాన్యం ఆటోనగర్లో నిబంధనలకు విరుద్ధం గా ఒక ఎకరా స్థలంలో అక్రమంగా గత ప్రభుత్వ హయాంలో తెదేపా పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని దానిని వెంటనే తొలగించాలని మండల వైకాపా నాయకులు బుధవారం నిరసన తెలియజేసి తాసిల్దార్ , ఎస్ఐ కు వినతి పత్రాలను అందించారు . ఈ సందర్భంగా మండల కన్వీనర్ జూటూరు శేఖర్ వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పరిటాల కుటుంబం అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడిందని ఆటో నగర్లో నిబంధనలకు విరుద్ధంగా పరిటాల భవన్ అని పేరు పెట్టి తెదేపా కార్యాలయం నిర్మించారని అధికారులు వెంటనే దీనిపై విచారణ జరిపించి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ చంద్ర , సింగా రప్ప, చిన్నికృష్ణారెడ్డి మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయగడ్డ కదిరప్పకు నివాలర్పించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్



గుంతకల్లు ఫిబ్రవరి 01 మనం న్యూస్ : గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామం లో బోయగడ్డ కదిరిప్ప మృతదే హానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్ నివాలర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ నాగసముద్రం గ్రామానికి వెళ్లి కదిరిప్ప భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కదిరిప్ప కుమారులకు మనోధైర్యం కల్పించి, తాను తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


## ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు వెళితే విజయం తథ్యం..

**- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**



ధర్మవరం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ప్రతి విద్యార్థి లక్ష్యముతో ముందుకు వెళితే విజయం తథ్యం అని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎం ఈ ఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతి సాయంత్రం పూట ఉపహార వ్యవస్థ ఏర్పాటుకు కమిషనర్ ముఖ్యఅతిథిలుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాలని, ఆటపాటలకు స్వస్తి పలికి, ఏకాగ్రతతో, ఇష్టంతో చదివితే విజయం తప్పక లభిస్తుందని తెలిపారు. ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని, ఉపాధ్యాయులు కూడా పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా ఉత్తీర్ణత అయ్యేవిధంగా కృషి చేయాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల ఓ మంచి గుర్తింపు పొందిందని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులే ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని తెలుపుతూ, తన వంతుగా కూడా నగదును అందజేశారు, మున్ముందు దాతలద్వారాకూడా విరాళాలు సేకరి ంచి, విద్యార్థులకు ఆకలి బాధ లేకుండా హెచ్ఎం.. చర్యలు తీసుకో వాలని సూచించారు. అనంతరం హెచ్ఎం ఉమాపతి ఎంఈఓ కౌన్సిలర్లు నీలూరు వెంకటరాముడు కేతా లోకేష్, మాజీ కౌన్సిలర్ బిరేఎర్రి స్వామి, విద్యా కమిటీ చైర్మన్ రమణ, వైస్ చైర్మన్లు నూర్జహాన్, బాబ్జాన్, ఉపా ధ్యాయ బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యా యులు రామకృష్ణ నాయక్, హరి శంకర్, మహేశ్వర్ రెడ్డి, శివరత్న, లావణ్య ,సుజాత, గీత, మంజుల, విజయలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో మోదుపల్లి దీక్షిక ప్రతిభ




రాప్తాడు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: రాప్తాడు మండలం హ0పాపురం గ్రామానికి చెందిన మోదుపల్లి సీతారాముడు మనవరాలు(మోదుపల్లి శేషాద్రి నాయుడు కుమార్తె) జాతీయస్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఛాంపియన్షిప్ కప్ సాధించింది. దీక్షిత హైదరాబాదులోని మౌంట్ లిటరజి ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. దీక్షిత చిన్నతనం నుంచే చెస్ పోటీల్లో ఉత్సాహంగా రాణిస్తోంది. తమిళనాడులోని హోసూర్ లో బుధవారం అండర్ 11 బాలికల విభాగంలో జాతీయ స్థాయి చెస్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు భారతదేశంలోని దాదాపు 26 రాష్ట్రాలకు చెందిన బాలికలు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మోదుపల్లి దీక్షిత చెస్ పోటీల్లో పాల్గొనింది. చెస్ పోటీలలో దీక్షిత అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి ఛాంపియన్షిప్ కప్ కైవసం చేసుకుంది. చెస్ ఫెడరేషన్ చైర్మన్ ఇండియన్ చీఫ్ ఆర్బిటర్ అనంతరామన్ చేతులు మీదుగా కప్ అందుకుంది. చిన్న వయసులోనే జాతీయస్థాయి చెస్ పోటీలలో రాణించడం ఎంతో గర్వకారణమని దీక్షిత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## పరిసరాల సంరక్షణ సామాజిక బాధ్యత కావాలి


**న్యాయమూర్తి హాజీ హుస్సేన్ సాబ్ యాదవాడ వెల్లడి**



బళ్లారి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ఆరోగ్యకర సమాజ స్థాపన, పరిసరాల సంరక్షణసామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాలని న్యాయమూర్తి, హాజీ హుస్సేన్ సాబ్ యాదవాడ పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని సిరుగుప్ప పట్టణంలో కోర్టు ఆవరణంలో తాలూకా న్యాయ సేవ విభాగం, న్యాయవాదుల సంఘం, వివిధ విభాగాల సహకారంతో ఏర్పాటుచేసిన జాతీయ పరిశుభ్రత దినం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మనం నివసించే చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్లమన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు,పక్కవారి ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించినట్లు అవుతుందన్నారు.మనం నివసించే పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు తమ దరి కి చేరవని చెప్పారు. ఇదే నెల 11వ తేదీ కక్షిదారులు తమ దావాలను సులభతరమైన మార్గంలో పరిష్కరించుకునేందుకు కోసం,కోర్టుఆవరణంలోలోక్ అదాలత్ నిర్వహి స్తున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని కోర్టు కక్షిదారులువిని యోగించు కోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగాకార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎన్ మంజునాథ్ గౌడ, కార్యదర్శి కే రాఘవేంద్ర, కొట్టూరు సీనియర్ న్యాయవాది, ఎన్ అబ్దుల్ సాబ్, ప్రభుత్వ కోఆర్డినేటర్ బిఎల్ శారద, న్యాయవాదులు మల్లీ గౌడ వెంకటేష్ నాయక్ పి మహాదేవ ప్ప, యు వెంకోబా, వేట గౌడ కే శివకుమార్ స్వామి, అక్షరాస్యత కమిటీ సభ్యుడు అబ్దుల్ నబీనౌషాద్ అలీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మళ్లీ మొండిచెయ్యి

**జిల్లా ఏఐడీఎస్ఓ ఉపాధ్యక్షుడు ఆగ్రహం**



బళ్ళారి, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యారంగానికి మాత్రం మొండిచెయ్యే మిగులుతోందని, ఏ ఐ డి ఎస్ ఓ జిల్లా ఉపాధ్యక్షుడు కే ఈరన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ సంవత్సరం కూడా కేంద్రం బడ్జెట్లో విద్యార్థుల సంక్షేమానికి విద్యారంగానికి అవసర మయ్యే సమర్ధవంతమైన నిధుల కేటాయింపులో సంపూర్ణంగా విఫల్లత చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు విధానాలు కార్పొరేట్ విద్యాలయాలకు అనుకూలంగా ఉండడంతో ప్రతి సంవత్సరంమధ్యలో చదువు మానేసే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు.

## ఘనంగా భీష్మ జయంతి వేడుకలు.




సింగనమల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): బెస్త సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ జిల్లా కార్యదర్శి భాస్కర్ ఆదేశాల మేరకు బుధవారం మం డల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువు నందు గంగపుత్రుల ఆరా ధ్యుడు భీష్మ జయంతి వేడుకలు నియోజకవర్గ బెస్త సంఘం కార్యదర్శి నారాయణస్వామి బెస్త సంఘం మండలాధ్యక్షుడు బెస్త కృష్ణమూర్తి సింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భీష్ముడు సత్య వర్ధనుడు పరాక్రముడు ఆయన జయంతి సంద ర్భంగా భీష్మ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బెస్త కృష్ణమూర్తి పాపన్న సుబ్బయ్య వెంకటరమణ ఓబులేసు బెస్త శివశంకర్ బెస్త షేక్షావలి తిరుపాలు నాగముని తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్.బండి కిష్టప్ప



రాయదుర్గం, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : ఎలాంటి పొరపొచ్చలు లేకుండా మీ వివాహ జీవితం సంతోషంగా సాగాలని మీ పవిత్ర బంధం పిల్లపాపలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప నూతన వధూవరులను దీవించారు. రాయదుర్గం మండలం 74 ఉడేగోళం శ్రీ మద్దానేశ్వర స్వామి కళ్యాణమండపంలో జరిగిన కేడిమి రుక్మిణి,నాగరాజు దంపతుల ఆహ్వానం మేరకు వారిజ్యేష్ట పుత్రిక కే.లక్ష్మి, బి. మనోహర్ వివాహ వేడుకలకు ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సుద్దప్ప, న్యాయ సలహాదారులు దాసరి రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులు కురబ గురుమాల్ శ్రీనివాసులు, కంసాలి విజ్జితో కలిసి నూతన వధూ వరులను తలంబ్రాలు అక్షింతలతో ఆశీర్వదించారు. అందరిఆశీర్వాదంతో మాంగళ్యధా రణ వివాహ బంధంతో ఒక్కటైన నవ దంపతుల కొత్త పెళ్లి జీవితం జీవితం సుఖ,సంతోషాలతో సాగాలని వారు నూతన వధూవరులను అభినందించారు.

## ఘనంగా జరిగిన వసంత మహోత్సవం, డోలి కోస్తవం



ధర్మవరం, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : పట్టణంలోని మార్కెట్ వీధిలో గల శ్రీ మార్కండేయ స్వామి దేవాల యంలో మూడవ రోజు బుధవారం అర్చకులు శ్రీవత్స వారి శిష్య బృందం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పంచామృతాభిషేకం, షోడ శోపచార పూజ భక్తా నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది కుల బాంధవుల నడుమ వసంత మహోత్సవ కార్యక్రమానికి వందలాది మంది తరలివచ్చారు. ఉభయ దాతలుగా పొలం కృష్ణమూర్తి అండ్ సన్, శ్యామల సేపూరి కృష్ణయ్య అండ్ సన్స్ ,నాగరత్నమ్మ జింక కంబగిరి అండ్ సన్స్, సరస్వతి జింక శ్రీనివాసులు అండ్ సన్స్, చెన్నమ్మ వర్ది చెన్నకేశవులు అండ్ సన్, ధోని కోస్తావా ఉభయ దాతలుగా 14 మంది దాతలుగా వ్యవహరించడం పట్ల కమిటీ వారు వారి పేరిటన ప్రత్యేక పూజలు చేయించి, ఘనంగా సత్కరించారు. తదుపరి సాయంత్రం భద్రావతి భావన రూ సేంద్రుల వారికి డోలి కోసవం అనగా శయినోత్సవమును సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య ,ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప, కోశాధికారి పోరాల్ల పుల్లయ్య, సహాయ కార్యదర్శి బొడగల శంకర, సమన్వయ కమిటీ సభ్యులు అండ్ గౌరవ అధ్యక్షులు కుంటూ మల్ల నారాయణ, ఆర్వేటి లక్ష్మీకాంతం ,నాగమల్లి, వెంకటస్వామి తోపాటు కమిటీ పాలకవర్గం పాల్గొన్నారు.

## 5న శ్రీ కోట మల్లేశ్వరస్వామి బ్రహ్మారథోత్సవం



బళ్లారి, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: ఈనెల 5వ తేదీ బళ్ళారి నగర ఆరాధ్య దేవత శ్రీ కోట మల్లేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం సాయంత్రం 4 గంటలకు అశేష జన వాహిని మధ్యన రథోత్సవం లాగడం జరుగుతుందని దేవస్థానం,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హనుమంతప్ప తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 28వ తేదీ నుండిఐదవ తేదీ దాకా వివిధ ధార్మిక కార్యక్రమాలు రాష్ట్ర దేవాదాయ శాఖ నేతృత్వంలో దేవస్థానంలో జరుగుతాయని,ప్రధానంగా గత 3 సంవత్సరాల నుండి కరోనా కారణంగా సంభ్రమంగా ఆచరించేందుకు అవకాశం లేకపోయింద న్నారు. ఈ సంవత్సరం భక్తర్ల సహకారంతో వేడుకలుగా ఆచరించడం జరుగుతుందని తెలిపారు. రథోత్సవం వేడుకల్లో ప్రధానంగా ఈనెల మూడవ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆలయంలో మల్లేశ్వర స్వామి మరియు పార్వతి దేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. ఐదో తేదీ ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు మీన లగ్నంలో మడుగు తేరు, సాయంత్రం 4 గంటలకు వివిధ పుష్పాలతో అలంకరించిన రథోత్సవాన్ని నగర వీధుల్లోలాగుతారని.భక్తాదులు అన్ని కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

# న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం



- టీ20 సిరీస్ కైవసం

అహ్మదాబాద్: నరేంద్రమోడీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన చివరిదైన మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో దుమ్మురేపిన భారత్.. బౌలింగ్‌లో అదర గొట్టడంతో 168 రన్స్ భారీ తేడాతో గెలిచి సిరీస్‌ను 2–1తేడాతో కైవసం చేసుకుంది. టీ20ల్లో టీమిండియాకు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. 235 రన్స్ భారీ టార్గెట్తో బరిలోకి దిగిన కివీస్ 12.1 ఓవర్లలో 66 రన్స్ చేసి ఆలౌటైంది. భారత బౌలర్లు దుమ్మురేపడంతో న్యూజిలాండ్ బ్యాటర్లు పరుగులు సాధించేందుకు అష్టకష్టాలు పడ్డారు. ఓపెనర్ ఫిన్ అలెన్ (3)ను మొదటి ఓవర్లోనే పెవిలియన్‌కు పంపిన పాండ్యా కివీస్ వికెట్ల ఖాతా తెరిచాడు. అనంతరం రెండో ఓవర్లో కాన్వే (1), చాప్మన్ (0)ను ఔట్ చేసిన అర్ష్‌దీప్ న్యూజిలాండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఫిలిప్స్ (2), బ్రేస్వెల్ (8) శాంట్నర్ (13) కూడా పూర్తిగా విఫలమవడంతో 9ఓవర్లలోనే 53 రన్స్‌కు 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. డార్లెల్ మిచెల్ (35) ఒక్కడే పోరాడినా మిగతా బ్యాటర్ల నుంచి మద్దతు కరవవడంతో కివీస్ భారీ ఓటమి మూటగట్టుకుంది. ఇండియా బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ 4 వికెట్లతో అదరగొట్టగా.. అర్షదీప్, ఉమ్రాన్ మాలిక్, శివం మావి చెరో 2 వికెట్లు దక్కించుకున్నారు.

కాగా, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోర్ సాధించింది. అద్భుత ఫామ్‌తో ఇరగదీస్తున్న యంగ్ ఓపెనర్ శుభ్మన్ గిల్ టీ20ల్లో తొలి సెంచరీ (63 బంతుల్లో 126 నాటౌట్)తో మెరవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 234/4 స్కోర్ చేసింది. మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఇషాన్ కిషన్ (1) మరోసారి విఫలమయ్యాడు. అనంతరం రాహుల్ త్రిపాఠి (44)తో కలిసి గిల్ బాదుడే లక్ష్యంగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను ఆడుకోవడంతో స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. అయితే తొమ్మిదో ఓవర్లో త్రిపాఠిని ఔట్ చేసిన సోధి రెండో వికెట్‌కు 80 రన్స్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఆపై సూర్యకుమార్ (24) గిల్‌కు సపోర్ట్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే 12 ఓవర్లో గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్య ఔటైనా.. గిల్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. లిస్టర్ వేసిన 16వ ఓవర్లో రెండు సిక్సర్లతో పాటు టిక్నెర్ వేసిన తర్వాతి ఓవర్లో రెండు సిక్సులు ఓ ఫోర్ బాది సెంచరీకి దగ్గరగా వచ్చాడు. ఆపై 18వ ఓవర్లో మరో సిక్స్ బాది టీ20ల్లో మొదటి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక, హార్దిక్ (30) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించడంతో టీమిండియా భారీ స్కోర్ నమోదు చేసింది.

## భారత క్రికెట్ భవిష్యత్ సూపర్ స్టార్లు వారే

### క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లే



న్యూఢిల్లీ: భారత క్రికెట్ భవిష్యత్తు తారలుగా యువ క్రికెటర్లు అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్ మారతారని క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లే తెలిపాడు. వీరిద్దరూ ఎదుగుతున్న తీరు అద్భుతంగా ఉందని కొనియాడాడు. ఐపీఎల్‌లోని పంజాబ్ కింగ్స్ తరపున అర్ష్‌దీప్ ఆడుతున్న విషయం తెలిసిందే. అనిల్ కుంబ్లే గత సీజన్ వరకు పంజాబ్ జట్టుకు డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఈ క్రమంలో అత్యంత తక్కువ వ్యవధిలోనే అర్ష్‌దీప్ కీలక పేసర్‌గా మారడం అద్భుతమని కుంబ్లే అన్నాడు. గతేడాది ఆసియా కప్, టీ20 ప్రపంచకప్‌లో అర్ష్‌దీప్ కీలక బౌలర్‌గా మారాడు. ''అర్ష్‌దీప్‌తో కలిసి పని చేశా. టీమ్‌ఇండియా కోసం అతడు ఎదుగుతున్న తీరు అద్భుతం. రాబోయే కాలంలో భారత బౌలింగ్ సూపర్ స్టార్‌గా మారతాడు'' అని కుంబ్లే తెలిపాడు. గత జులైలో టీ20 అరంగేట్రం చేసిన అర్ష్‌దీప్ 25 మ్యాచుల్లో 39 వికెట్లు తీశాడు. కేవలం మూడు వన్డేలను మాత్రమే ఆడిన అర్ష్‌దీప్ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.యువ ఆటగాడు ఇషాన్ కిషన్ నైపుణ్యమున్న బ్యాటర్ అని, భవిష్యత్తులో తప్పకుండా ఉన్నత శిఖరాలకు వెళ్తాడని కుంబ్లే అభిప్రాయపడ్డాడు. ''బ్యాటింగ్‌లో ఇషాన్ కిషన్ సూపర్బ్. వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. అందుకే అతడు కూడా భవిష్యత్ సూపర్ స్టార్‌గా ఎదుగుతాడు'' అని వెల్లడించాడు. అయితే కుంబ్లే అభిప్రాయానికి భిన్నంగా మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ మరో ఇద్దరిని ఎంపిక చేసుకొన్నాడు. ఉమ్రాన్ మాలిక్, తిలక్ వర్మ వైపు మొగ్గు చూపాడు. తిలక్ వర్మ నాయకుడిగా మారే సత్తాఉందనితెలి పాడు. ''ఉమ్రాన్ బౌలింగ్ చాలా వేగంగా ఉంటుంది. ఇప్పటికే భారత్ తరపున ఆడుతున్నాడు. అతడు కూడా సూపర్ స్టార్‌గా మారతాడు. బ్యాటింగ్‌లో తిలక్ వర్మకే నా ఓటు. గత కొన్నేళ్లుగా అతడి ఆటతీరును పరిశీలించండి. కేవలం బ్యాటింగ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లేదు. భవిష్యత్తులో జట్టును నడిపించగల సత్తా కూడా అతడిలో ఉంది'' అని పటేల్ వ్యాఖ్యానించాడు.

## బడ్జెట్లో క్రీడారంగానికి భారీ నిధులు..

## క్రీడల మంత్రిత్వ శాఖకు రూ. 3,397.32 కోట్లు

### గతేడాది కంటే 358 కోట్లు అదనం



న్యూఢిల్లీ: 2023–2024 కేంద్ర బడ్జెట్లో క్రీడా రంగానికి తగిన ప్రాధాన్యం లభించింది. క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భారీ కేటాయింపులు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఈసారి బడ్జెట్ కేటాయించారు. వచ్చే ఏడాది జరగనున్న ఒలింపిక్స్‌తో పాటు ఈ ఏడాది జరగనున్న ఆసియాన్ గేమ్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తోంది. అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలోని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు ఈసారి 3,397.32 కోట్ల రూపాయలు ఇచ్చారు. గతేడాదితో పోల్చితే 358కోట్ల రూపాయల నిధులను పెంచారు నిర్మలమ్మ. గతేడాది 2022–23 బడ్జెట్‌లో క్రీడలకు రూ.3,062.60 కోట్లు కేటాయించారు. 2017–18లో రూ.1943 కోట్లు, 2018–19లో రూ.2197 కోట్లు, 2019–20లో రూ.2776 కోట్లు, 2020–21లో రూ.2826 కోట్లు, 2021–22లో 2596 కోట్లు.. ఇక గతేడాది 3వేల కోట్ల మార్కును టచ్ చేసిన క్రీడా బడ్జెట్ ఈ సారి 3,397 కోట్ల రూపాయలకు పెరిగింది. క్రీడల అభివృద్ధిలో భాగంగా క్రీడాకారులకు నేషనల్ క్యాంప్‌లు, శిక్షణ, మౌలిక వసతుల కల్పన, శిక్షణ కార్యాలయాల్లో వసతులు, సరికొత్త క్రీడా సామగ్రి ఏర్పాటు తదితర అవసరాల కోసం కేంద్ర క్రీడాశాఖ ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. అయితే స్పోర్ట్స్ బడ్జెట్‌ను గతం కంటే భారీగా పెంచిన కేంద్రం.. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా–సాయ్‌ను మాత్రం చిన్నచూపు చూసినట్లు కనిపిస్తోంది. ఖేలో ఇండియాకు ఏకంగా 1,045 కోట్ల రూపాయలు కేటాయించిన నిర్మలా.. సాయ్‌కు మాత్రం 785 కోట్ల రూపాయలతో సరిపెట్టింది. నిజానికి ప్రతి ఏడాది సాయ్ కంటే ఖేలో ఇండియాకే ఎక్కువ నిధులు కేటాయిస్తుంది కేంద్రం. క్రీడా రంగ అభివృద్ధికి సంబంధించి ఖేలో ఇండియాకు నిధుల పెంపు సానుకూల సంకేతం అయినప్పటికీ.. సాయ్, జాతీయ క్రీడా సమాఖ్యలకు నిధులు తక్కువ కేటాయించడంపై విమర్శలు వ్యక్తమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటు, పరికరాలను అందించడం, జాతీయ శిబిరాలను నిర్వహించడానికి సాయ్ నోడల్ సంస్థగా ఉంది. అలాంటి సాయ్‌కు స్థాయికి తగినట్లుగా నిధులు కేటాయింపు జరిగిందా అనే కచ్చితంగా అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. అటు నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్‌కు రూ.325 కోట్లు నేషనల్ సర్వీస్ స్కీమ్‌కు కూడా 325 కోట్లు.. నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్‌కు రూ.15 కోట్లు కేటాయించారు.

## క్లిష్ట పరిస్థితుల్లోనూ.. ప్రశాంతంగా ఉండటం అలా వచ్చిందే..సూర్యకుమార్ యాదవ్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ చరిత్రలో ఎంఎస్ ధోనీది ప్రత్యేక స్థానం. టీమ్ ఇండియాకు టీ20, వన్డే ప్రపంచ కప్‌ను అందించిన నాయకుడు. ఒత్తిడి సమయంలోనూ తనదైన అద్భుతమైన నిర్ణయాలతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించిన మిస్టర్ కూల్ కెప్టెన్. నిశ్శబ్దంగా కర్తవ్య బాధ్యతలను నిర్వర్తించిన ధోనీని టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తాడు. క్లిష్టమైన ట్రాక్‌లపైనా భారత్‌ను అద్భుతంగా నడిపించిన ధీశాలిగా అభివర్ణించాడు. టీ20ల్లో టాప్ ర్యాంకర్‌గా ఉన్న సూర్యకుమార్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడుతున్నాడు. కీలకమైన రెండో మ్యాచ్‌లో విజయతీరాలకు చేర్చిన సూర్య.. సిరీస్‌ను తేల్చే మూడో టీ20లోనూ రాణించేందుకు సన్నద్ధమవుతున్నాడు. సవాల్ విసిరిన లక్నో ట్రాక్‌పై ఎలాంటి ఆందోళన లేకుండా జట్టును గెలిపించడంపై సూర్యకుమార్‌ను విలేకర్లు ప్రశ్నించగా.. సిరీస్ మొదలైన రాంచీ నుంచే (ధోనీ సొంత రాష్ట్రం) ప్రారంభమై ఉంటుందని సరదాగా వ్యాఖ్యానించాడు.''న్యూజిలాండ్‌తోటీ20 సిరీస్‌రాంచీలో ప్రారంభమైంది. అక్కడి నుంచే 'ప్రశాంతంగా ఉండే వైఖరి' వచ్చి ఉంటుంది. అయితే, నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టకముందు దేశవాళీ క్రికెట్‌ను భారీ స్థాయిలో ఆడాను. అది చాలా సహాయ పడింది. ఛాలెంజింగ్ విసిరే పిచ్‌ల మీదే ఆడటం బాగా ఉపయోగపడింది. అక్కడ ఏదైతే నేర్చుకొన్నానో.. దానినే ఇక్కడ అమలు చేస్తున్నా. సీనియర్ల ఆటను చూడటంతో పాటు, క్లిష్ట సమయాల్లో వారు ఎలా హ్యాండిల్ చేశారనేది వారి మాటల్లోనూ తెలుసుకోవడం కూడా అక్కరకొచ్చింది'' అని సూర్యకుమార్ వెల్లడించాడు.న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో కీలకమైన మూడో మ్యాచ్‌కుఅహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సిద్ధమైంది. ఇరు జట్లూ 1–1తో సమంగా నిలిచాయి. సిరీస్ విజేతను తేల్చే మ్యాచ్ కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇటీవల అండర్–19 మహిళల ప్రపంచకప్‌ను గెలిచిన భారత జట్టు ప్లేయర్లను బీసీసీఐ సత్కరించనుంది. క్రికెట్ దిగ్గజం సచిన్ చేతుల మీదుగా నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలను సిద్ధం చేసింది.

## విధ్వంసం.. ఊచకోత.. అంతకుమించి..


### బీపీఎల్‌లో విండీస్ వీరుడి సునామీ శతకం



ఢాకా: బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే అత్యంత ప్రమాదకర బ్యాటింగ్ విధ్వంసం మంగళవారం (జనవరి 31) ఖుల్నా టైగర్స్–కొమిల్లా విక్టోరియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లకు చెందిన నలుగురు బ్యాటర్లు రికార్డ స్థాయిలో 26 సిక్సర్లు బాదారు. ఇందులో కొమిల్లా విక్టోరియన్స్ ఆటగాడు జాన్సన్ చార్లెస్ చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఈ విండీస్ వీరుడు 56 బంతుల్లో 5 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో అజేయమైన 107 పరుగులు చేసి తన జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. చార్లెస్ సునామీ శత కం.. విధ్వంసం, ఊచకోత అన్న పదాలను దాటిపోయి, ఇంకే పదం వాడాలో తెలియనంత రేంజ్‌లో సాగింది. చార్లెస్‌కు పాక్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ (39 బంతుల్లో 73; 8 ఫోర్లు, 4 సిక్సర్లు) బీభత్సమైన హాఫ్ సెంచరీ తోడ వ్వడంతో ప్రత్యర్థినిర్దేశించిన 211 పరుగుల భారీ టార్గెట్‌ను కొమిల్లా విక్టోరి యన్స్ మరో 10 బంతులు మిగిలుండగానే ఛేదించి రికార్డు విజయం సాధిం చింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఖుల్నా టైగర్స్.. తమీమ్ ఇక్బాల్ (61 బంతుల్లో 95; 11 ఫోర్లు, 4 సిక్సర్లు), షాయ్ హోప్ (55 బంతుల్లో 91 నాటౌట్; 5 ఫోర్లు, 7 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోర్ చేసింది. విండీస్ బ్యాటర్ హోప్ సిక్సర్ల వర్షం కురిపించాడు. మహ్మదుల్ హసన్ జాయ్ (1) తక్కువ స్కోరుకే ఔట్ కాగా.. అనంతరం కష్టసాధ్యమైన 211 లక్ష్యాన్ని ఛేదిం చేందుకు బరిలోకి దిగిన కొమిల్లా విక్టోరియన్స్.. ఆది నుంచే ఎదురుదాడికి దిగింది. ఓపెనర్ లిటన్ దాస్ (4) రిటైర్డ్ హర్ట్‌గా, కెప్టెన్ ఇమ్రుల్ ఖయేస్ (5) త్వరగా ఔటైనప్పటికీ.. మహ్మద్ రిజ్వాన్, జాన్సన్ చార్లెస్ బౌండరీలు, సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్ల దుమ్ముదులిపారు. వీరిద్దరి ధాటికి కొమిల్లా విక్టోరియన్స్ 18.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కొమిల్లా విక్టోరియన్స్.. సిల్హెట్ స్ట్రయికర్స్, ఫార్చూన్ బారిషల్ జట్లతో సహా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది.

## మహిళల ఐపీఎల్ వేలానికి ముహూర్తం ఖరారు..

### ఫిబ్రవరి 11, 13 తేదీల్లో నిర్వహించే అవకాశం




న్యూఢిల్లీ:మహిళల ఐపీఎల్‌కు సంబంధించిన తొట్టతొలి వేలానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ముందు అను కున్న విధంగా వేలం ప్రక్రియను ఫిబ్ర వరి తొలి వారంలో కాకుండా ఫిబ్ర వరి 11, 13 తేదీల్లో నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. మెజార్టీ శాతం డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీలను (ఐదులో నాలుగింటిని) దక్కించుకున్న యాజమాన్యాలు దుబాయ్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో బిజీగా ఉండనుండటం వేలం తేదీల్లో మార్పులకు కారణంగా తెలుస్తోంది.అందుకే ఐఎల్‌టీ20 ఫైనల్ ముగిసాక ఈ తంతుని నిర్వహించాలని ఆయా ఫ్రాంచైజీల యాజమాన్యాలు బీసీసీఐని కోరాయట. ఈ విషయంపై అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది. మరోవైపు వేలం ప్రక్రియను ఢిల్లీ లేదా ముంబై నగరాల్లో నిర్వహించే అవకాశం ఉంది. మహిళల టీ20 వరల్డ్ కప్ ముగిశాక మార్చి 4 – 24 మధ్యలో డబ్ల్యూపీఎల్‌ను నిర్వహించాలని బీసీసీఐ భావిస్తోంది.**డబ్ల్యూపీఎల్‌కు సంబంధించిన వివరాలు..**

**లీగ్లో మొత్తం జట్లు: 5**


మ్యాచ్‌ల సంఖ్య (అంచనా): 22

వేదికలు (అంచనా): బ్రబౌర్న్ స్టేడియం (ముంబై), డీవై పాటిల్ స్టేడియం (ముంబై)

**జట్లు తదితర వివరాలు..**

1. అదానీ స్పోర్ట్స్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ (అహ్మదాబాద్, 1289 కోట్లు)
2. ఇండియా విన్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ముంబై, 912.99 కోట్లు)
3. రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బెంగళూరు, 901 కోట్లు) 4. జేఎస్‌డబ్ల్యూ జీఎంఆర్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఢిల్లీ, 810 కోట్లు)
5. క్యాప్రీ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లక్నో, 757 కోట్లు)

## ఇక సోషల్ మీడియా మోత మొగిపోవాలి..




నిమ్మళంగా కనపడే నిప్పుకొండ లాంటి పవన్ కళ్యాణ్, నిలువెత్తు రాజసంలా ఉండే బాలకృష్ణలు కలిస్తే మాటల తూటాలు పేలాల్సిందే అంటూ ఆహా ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. క్రేజీ ఎపిసోడ్‌కు రెడీ అవ్వండి అంటూ ఆహా వాళ్లు ప్రోమోని రిలీజ్ చేసి ఎపిసోడ్‌పై అంచనాలని పెంచారు. ఫ్యాన్ అకౌంట్స్ పోస్ట్ చెయ్యడానికి రెడీ చేసిన డీపీ, ఆహా రిలీజ్ చేసిన కాసేపట్లోనే వైరల్ అయిపోయింది. అన్ని ఫ్యాన్ అకౌంట్స్ కామన్ డీపీని పోస్ట్ చేస్తున్నాయి.అన్‌స్టాపబుల్ షోకి గత రెండు సీజన్స్‌లో ఎంతోమంది స్టార్స్ వచ్చారు కానీ పవన్ కళ్యాణ్‌కి చేస్తున్న రేంజ్ సెలబ్రేషన్స్ మాత్రం ఏ హీరోకి చెయ్యలేదు. బాప్ ఆ ఆల్ ఎపిసోడ్స్ అంటూ ఆహా ఈ సీజన్ క్లోజింగ్ ఎపిసోడ్‌ని గట్టిగా ప్రమోట్ చేస్తుంది. ఫ్రైడే రిలీజ్ కావాల్సిన పవన్ కళ్యాణ్–బాలకృష్ణల ఎపిసోడ్‌ని ఫ్యాన్స్ కోసం ఒక్కరోజు ముందే అంటే గురువారం నైట్ 9 గంటలకే స్ట్రీమ్ చెయ్యనున్నారు. ప్రభాస్ వచ్చినప్పుడు ఆహా క్రాష్ అయ్యింది, ఇప్పుడు పవన్ కళ్యాణ్ అభిమానుల దెబ్బకి ఇంకేం అవుతుందో చూడాలి.కొంచెం ఫన్, కొంచెం పాలిటిక్స్, కొంచెం పర్సనల్ ఇలా పవన్ కళ్యాణ్ ని సంబంధించిన అన్ని విషయాలని బాలయ్య ఆడియన్స్‌కి తెలిసేలా చెయ్యబోతున్నాడట. ఒక టాక్ షో హిస్టరీలోనే ముందెన్నడూ లేని రికార్డ్స్‌ని క్రియేట్ చేసిన అన్‌స్టాపబుల్ షో సీజన్ 2 పవన్ కళ్యాణ్ ఎపిసోడ్‌తో ఎండ్ అయిపోతే మరి సీజన్ 3 ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? దాని అప్డేట్ ఎప్పుడు ఇస్తారు? సీజన్ 3 ఉంటుందా లేక ఇక్కడితో బాలయ్య టాక్ షోకి ఎండ్ కార్డ్ పడుతుందా అనేది తెలియాలి అంటే ఈ బాలయ్య–పవన్ కళ్యాణ్‌ల ఫైనల్ ఎపిసోడ్ వచ్చే వరకూ వెయిట్ చెయ్యాల్సిందే.

## 30 రోజుల్లో మైత్రీ మూవీ మేకర్స్ హ్యాట్రిక్!?




మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రారంభించినప్పుడు వరుసగా 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్', 'రంగస్థలం' చిత్రాలతో హ్యాట్రిక్‌ను సాధించింది. ఆ తర్వాత కొన్ని పరాజయాలు ఎదురయ్యాయి. తిరిగి 'ఉప్పెన', 'పుష్ప', 'సర్కారు వారి పాట'తో మరోసారి హ్యాట్రిక్‌ను ఈ సంస్థ అందుకుంది. మొదటి హ్యాట్రిక్ తర్వాత ఎలాగైతే కొన్ని పరాజయాలను అందుకుందో, సెకండ్ హ్యాట్రిక్ తర్వాత కూడా మూడు పరాజయాలను చవిచూసింది. అయితే ఈ యేడాది ప్రారంభంలోనే మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ జైత్ర యాత్ర మొదలెట్టింది. జనవరి 11న వచ్చిన బాలకృష్ణ 'వీర సింహారెడ్డి', 12న విడుదలైన చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'తో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్‌ను అందుకుంది. ఆ ఊపుతోనే ఇప్పుడు 30 రోజులు గడవకముందే ముచ్చటగా మూడో చిత్రం 'అమిగోస్'ను ఫిబ్రవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ 'అమిగోస్' మూవీలో మూడు భిన్నమైన పాత్రలతో జనాలను మెప్పించబోతున్నాడు. రెండు దశాబ్దాల క్రితమే షార్ట్ ఫిల్మ్ మేకర్‌గా అవార్డులను అందుకుని, ఆపైన 'వలయం' అనే ఫీచర్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన రాజేంద్ర రెడ్డి 'అమిగోస్' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చిత్రం ఏమంటే 'అమిగోస్' అనేది ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సొంత నిర్మాణ సంస్థ పేరు. టైటిల్ అనౌన్స్ మెంట్ నుండి జనాలలో ఆసక్తిని కలిగిస్తున్న 'అమిగోస్' కోసం నందమూరి బాలకృష్ణ 'ధర్మక్షేత్రం'లోని 'ఎన్నో రాత్రులొస్తాయి కానీ' అనే పాటను రీమిక్స్ చేశారు. తాజాగా విడుదలైన ఈ పాట సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. అలానే కళ్యాణ్ రామ్ గత చిత్రం 'బింబిసార' చక్కని విజయాన్ని అందుకోవడం, మైత్రీ మూవీ మేకర్స్ తిరిగి సక్సెస్ ట్రాక్ మీదకు రావడం 'అమిగోస్' కు కలిసొచ్చే అంశాలు. ఈ సినిమాలో ఏమాత్రం కొత్తదనం ఉన్నా తెలుగు ప్రేక్షకులు ఆదరించడం ఖాయం. ఇప్పటికే విడుదలైన సినిమా పాటలు, ప్రచార చిత్రాలను చూస్తుంటే ఆ కళ 'అమిగోస్'లో స్పష్టంగా కనిపిస్తోంది. సో నెల రోజుల వ్యవధిలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ హ్యాట్రిక్ సాధించే ఆస్కారం ఉంది. అదే జరిగే మైత్రీ మూవీ మేకర్స్ తన జర్నీలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించినట్టు!!

# మనం సినిమా

manamcinema

## 'తెలుసా.. మనసా' అంటున్న పార్వతీశం



'కేరింత' ఫేమ్ పార్వతీశం హీరోగా జశ్విక హీరోయిన్‌గా వైభవ్ దర్శకత్వంలో వర్షా ముందాడ, మాధవి నిర్మిస్తోన్న న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్ స్టోరి 'తెలుసా.. మనసా..'. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రమిది. పల్లెటూరిలో బెలూన్స్ అమ్ముకునే మల్లిబాబు, అదే ఊర్లో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ సుజాతను ప్రేమిస్తాడు. ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ ఉంటుంది కానీ ఎప్పుడూ దాన్ని వ్యక్తం చేసుకోరు. అయితే ఉన్నట్లుండి మల్లిబాబు కలలు కూలిపోతాయి. సుజాతకు దూరం కావాల్సి వస్తుంది. మరి వారిద్దరూ కలుసుకున్నారా? లేదా? అనేదే ఈ చిత్ర కథ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. బుధవారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేసి చిత్ర యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు పార్వతీశం,జశ్వికతో పాటుసీనియర్‌నటీమణి రోహిణి హట్టంగడి కూడా ఉన్నారు.నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ స్వరాలు సమకూర్చుతున్న ఈ సినిమాకు ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

## విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కు సమంత క్షమాపణ



నటుడు విజయ్ దేవరకొండ అభిమానులకు సమంత క్షమాపణలు చెప్పారు. విజయ్‌తో కలిసి నటిస్తోన్న 'ఖుషి' షూట్‌లో తాను అతి త్వరలోనే పాల్గొంటానని ట్వీట్ చేశారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌ను ఆమె ట్యాగ్ చేశారు. అసలేం జరిగిందంటే..విజయ్ దేవరకొండ – సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఖుషి' గతేడాది పట్టాలెక్కింది. ఫీల్ గుడ్ ప్రేమకథా చిత్రంగా ఇది మొదలైంది. కశ్మీర్ నేపథ్యంలో ఈ కథ సాగనుంది. గతేడాది షూట్‌ను మొదలుపెట్టారు. కశ్మీర్ పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లోనూ సినిమాకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ క్రమంలోనే సమంత మయోసైటిస్ బారిన పడటంతో ఆమె కొన్ని నెలలపాటు షూట్‌కు దూరంగా ఉన్నారు. దీంతో సినిమా వాయిదా పడింది.కాగా, మయోసైటిస్ నుంచి కోలుకున్న సమంత ఇటీవల 'సిటాడెల్' కోసం రంగంలోకి దిగారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోని ఆమె తాజాగా ట్విటర్‌లో షేర్ చేయగా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేశారు. ''మేడమ్.. 'ఖుషి' సంగతి ఏం చేశారు?'' అని ప్రశ్నించారు. దానిపై స్పందించిన సామ్.. రౌడీ బాయ్ అభిమానులకు సారీ చెప్పి.. అతి త్వరలో సెట్లోకి అడుగుపెడతానని గుడ్‌న్యూస్ చెప్పారు.


## యంగ్ హీరో చేతికి 'కబ్జా'..




### మార్చి 17న విడుదల

కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ స్థాయిలో వస్తున్న మరో సినిమా 'కబ్జా'. ఉపేంద్ర, కిచ్చా సుదీప్ లాంటి స్టార్ హీరోస్ నటిస్తున్న ఈ పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా మార్చ్ 17న ఆడియన్స్ ముందుకి రానుంది.శ్రియ హీరోయిన్‌గా నటిస్తున్న కబ్జా మూవీకి రవి బసూర్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బిగ్గెస్ట్ ఎస్సెట్‌గా నిలవనుంది. ఆర్ చంద్రు డైరెక్ట్ చేస్తున్న కబ్జా మూవీని చంద్రు, అలంకార్ పాండియన్ కలిసి ప్రొడ్యూస్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో అన్ని భాషల్లో రిలీజ్ కానున్న ఈ మూవీపై తెలుగు లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఈ అంచనాలని కాష్ చేసుకోవడానికి యంగ్ హీరో నితిన్ రెడీ అయ్యాడు. నితిన్‌కి చెందిన 'రుచిరా ఎంటర్టైన్మెంట్స్', 'ఎన్ సినిమాస్' సంయుక్తంగా కబ్జా సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ నితిన్ అఫీషియల్‌గా ట్వీట్ చేశాడు. హీరోగా గత కొంతకాలంగా ఆశించిన స్థాయి హిట్స్ అందుకోలేక పోతున్న నితిన్, ఇటీవలే కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మూవీని తెలుగులో రిలీజ్ చేశాడు. లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ కమల్ హాసన్‌కే కాదు నితిన్ బ్యానర్ కూడా చాలా హెల్ప్ అయ్యింది. మంచి ప్రైస్‌కి విక్రమ్ రైట్స్ కొన్న నితిన్, తెలుగులో సాలిడ్ ప్రమోషన్స్‌ని చేసి మంచి డబ్బులు వెనకేసుకున్నాడు. ఇప్పుడు మరో లార్జర్ దెన్ లైఫ్ సినిమా అయినా కబ్జా మూవీని కూడా నితిన్ అదే రేంజులో ప్రమో ట్ చేస్తే అతని డిస్ట్రిబ్యూషన్‌లో మరో విక్రమ్ రేంజ్ హిట్ తెలుగులో వచ్చే ఛాన్స్ ఉంది. ఉపేంద్ర మూవీకి, కిచ్చా సు దీప్‌కి తెలుగులో మంచి గుర్తింపుతో పాటు మార్కెట్ కూడా బాగానేఉంది.సో అది నితిన్‌ని ఇంకాస్త కలిసొచ్చే విషయం.

## మా దేవుడు నువ్వేనయ్యా... మా కోసం వచ్చావయ్యా



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పుడు అంటే పాన్ ఇండియా సినిమాలు ఎక్కువ అయ్యి యాక్షన్ మోడ్ లోకి వెళ్తున్నాయి కానీ ఒక దశాబ్దం క్రితం వరకూ ప్రతి సినిమాలో కామెడీ ఉండేది. కామెడీ అంటే బ్రహ్మానందం గారు ఉండాల్సిందే. వెయ్యికి పైగా సినిమాలలో కనిపించి, ఒక్క డైలాగ్ కూడా చెప్పకుండా కేవలం ఎక్స్‌ప్రెషన్స్‌తో మనల్ని నవ్వించిన బ్రహ్మానందం ఇటివలే సినిమాలు బాగా తగ్గించారు. అప్పుడప్పుడూ జాతిరత్నాలు, వీర సింహా రెడ్డి లాంటి సినిమాల్లో అలా కనిపించి మనల్ని కాసేపు నవ్వించి వెళ్ళిపోతున్నారు కానీ బ్రహ్మానందం మార్క్‌తో ఫుల్ లెంగ్త్ సినిమా రాలేదు. మీమ్ పేజస్‌ని, ట్రోల్స్‌కి, సరదా జోకులకి ఇలా ఈరోజు సోషల్ మీడియాలో జరిగే ప్రతి కాన్వర్జేషన్‌కి బ్రహ్మానందం టెంప్లేట్లే నడిపిస్తున్నాయి. ఆయన మరోసారి ఫుల్ లెంగ్త్ కామెడీ క్యారెక్టర్ సినిమా చేస్తే ఎలా ఉంటుంది? మనం ఎంతగానో వెయిట్ చేస్తున్న ఆ మ్యాజిక్‌ని తెరపై మరోసారి చూపించడానికి దర్శకుడు తరుణ్ భాస్కర్ రెడీ అయ్యాడు. మన 'బ్రహ్మీ'ని రీలాంచ్ చేస్తున్నట్లు తరుణ్ భాస్కర్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చాడు. 'నేను కామెడీ సినిమా చేస్తున్నాను, కామెడీ అంటే కామెడీ కింగ్ బ్రహ్మానందం ఉండాల్సిందే. మన ప్రతి ఇంట్లో ఉండే తాత క్యారెక్టర్ లో వీల్ చైర్‌కే పరిమితం అయిన వరద అనే క్యారెక్టర్‌లో బ్రహ్మానందం నటిస్తున్నారు' అంటూ తరుణ్ భాస్కర్ అనౌన్స్ చేశాడు. ఒక పోస్టర్‌ని కూడా రిలీజ్ చేస్తూ కీడా కోలా చిత్ర యూనిట్ నుంచి బ్రహ్మానందంకి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాడు. 'పేరు వరద–పోసేది పితుకంత' అంటూ బయటకి వచ్చిన ఈ పోస్టర్‌లో బ్రహ్మీ కలర్ ఫుల్‌గా భలే ఉన్నాడు. మరి ఈ పాన్ ఇండియా మూవీ బ్రహ్మీని మళ్లీ మనకి పూర్తి స్థాయి కామెడీ క్యారెక్టర్ లో చూపించి ఫుల్ మీల్స్ పెడుతుందేమో చూడాలి.

## ఇన్నాళ్లకు మైకేల్ జాక్సన్ బయోపిక్..

### హీరోగా జాఫర్ జాక్సన్ పేరు తెరపైకి..



పాప్ రారాజు మైకేల్ జాక్సన్ మరణం ఇప్పటికి మిస్టరీగానే ఉంది. 50 ఏళ్ల వయస్సులో ఆయన మృతి చెందారు. ఇక ఆయన మరణాన్ని ఇప్పటికి సంగీత అభిమానులు జీర్ణించుకోలేకపో తున్న విషయం తెల్సిందే. ఆయన మన మధ్యలేకపోయిన బ్రేక్ డాన్స్ రూపంలో నిత్యం జీవించే ఉన్నాడు. మైకేల్ చనిపోయాకా ఆయన బయోపిక్ ను తీయడానికి చాలామంది ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మైకేల్ జీవితం అంటే వివాదాల పూతోట. సర్జరీలు, గొడవలు, ప్రేమలు, పెళ్లిళ్లు.. ఇలా అన్ని వివాదాలే. అవన్నీ కూడా సింగింగ్ రారాజు మీద అభిమానాన్ని చంపలేకపోయాయి. మూడుసార్లు ఆస్కార్ ను అందుకున్న జాన్ లోగన్. ఇక ఈ సినిమాకు అంటోనియో ఫుకో దర్శకత్వం వహిస్తుండగా మైకేల్ జాక్సన్ కుటుంబం నిర్మిస్తోంది. ఇక ఈ బయోపిక్‌లో మైకేల్ పాత్రలో ఎవరు నటిస్తారు అనేది పెద్ద ప్రశ్న. మైకేల్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న జాఫర్ జాక్సన్ లైన్‌లోకి వచ్చాడు. జాఫర్.. మైకేల్ తమ్ముడు కుమారుడు.. పాప్ సింగర్ అండ్ డాన్సర్. అతను కూడా ఈ పాత్ర చేయడానికి అదృష్టం చేసుకున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేసిన డైరెక్టర్.. త్వరలోనే ఈ బయోపిక్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారట. మరి ఈ బయోపిక్‌ను ఇండియాలో కూడా రిలీజ్ చేయమని అభిమానులు కోరుకుంటున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.